


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 07 డిసెంబర్ 2025

పేజీలు 18


ఆ రెవెన్యూ ఉన్నతాధికారి (ఆట"పాట యూట్యూబ్ ప్రోగ్రామ్ లతో) కాలక్షేపపు విధులు

# సకల కళా వల్లభుడా!?



“ కలెక్టర్ తర్వాత కలెక్టర్ అంత స్థాయిలో ఆ జిల్లాకి ఆదర్శంగా నిలవాల్సిన ఆ ఉన్నత రెవెన్యూ అధికారి. ఆట,పాట, యూట్యూబ్ ప్రోగ్రామ్‌లతో గానా కచేరి చేస్తూ కళ కళ వల అన్నట్లుగా సకల కళా వల్లభుడిగా తన జీవితాన్ని తేగ ఎంజాయ్ చేస్తున్నట్లుగా జిల్లా వాసుల నుండే బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆ ఉన్నత రెవెన్యూ అధికారి కాలక్షేపపు విధులు కారణంగా ఆ శాఖలోని పలువురు అధికారులు, సిబ్బంది లో నిర్లప్తత నిలకొని ఆ శాఖ మొత్తం అవినీతితో పక్కదారి పట్టే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

అనంతపురం, మేజర్ న్యూస్

గతంలోనూ ఇదే రెవెన్యూ అధికారి ఎస్సీ ఏకసభ్య కమిషన్ సమావేశంలో ఆన్లైన్ రమ్మీ ఆడుతూ అడ్డంగా మీడియా కంట పడ్డారు. ఆ ఏక సభ్య కమిషన్ లో కూర్చున్న చైర్మన్ కూడా ఆషామాషి వ్యక్తి కాదు.. ఆయన మంచి పేరు ఉన్న రాజు రంజన్ మిశ్రా. అది కూడా ఉమ్మడి జిల్లాల కలెక్టర్ల హాజరైన ఎస్సీలకు ఎస్సీ సబ్ ప్లాన్ కులాల భిన్నాభిప్రాయాల సేకరణ సమావేశమది.

02




ఎస్సీ ఎస్టీ సంఘాలు అప్పటి ఆందోళన చేస్తున్న ఫ్లెక్సీ ఫైల్ ఫోటో
( ఇన్సైడ్ అధికారి సెల్ఫోన్లో ఆన్లైన్ పేకాట ఆడుతున్న దృశ్యం)

- అవినీతితో పక్కదారి పడుతున్న ఆ శాఖ పనితీరు
- గతంలోనూ ఆన్లైన్ రమ్మితో అడ్డంగా దొరికిన ప్రభుత్వ చర్యలు శూన్యం
- అన్ని తెలిసినా జిల్లా కలెక్టర్ మౌనం వెనుక ?
- తుస్సుమన్న దళిత సంఘాల జేఏసీ నేతల పోరాటం
- బినామీ ఆస్తుల పోగుతో ఇంటి మనసులతోనూ కొత్త చిక్కులు
- అధికారితీరుతో మంట కలుస్తున్న జిల్లా పరువు ప్రతిష్టలు



## పోలీసుశాఖ ప్రతిష్ట కోసం
# సమిష్టిగా పనిచేద్దాం!!

### 63వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా ఎస్పీ జగదీష్ పిలుపు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పోలీస్ పరేడ్ మైదానం శనివారం హోంగార్డుల సందడి, సైనిక క్రమశిక్షణ, పోలీసు ప్రతిష్టతో కళకళలాడింది. 63వ హోం గార్డుల వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లా పోలీసులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ జగదీష్ గౌరవ వందనం స్వీకరించి ప్లటూన్లను పరిశీలించారు. అనంతరం హోంగార్డులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. హోంగార్డుల సేవలు పోలీసు శాఖకు శక్తి ఎస్పీ జగదీష్!!ఎస్పీ మాట్లాడుతూడతొలినాళ్లలో వాలంటరీ వ్యవస్థగా ప్రారంభమైన హోంగార్డు వ్యవస్థ, నేడు పోలీసుశాఖలో కీలక భాగస్వామిగా మారింది.పోలీసులకు ఏమాత్రం తీసిపోకుండా శాంతిభద్రతల పరిరక్షణ నుంచి ట్రాఫిక్ పర్యవేక్షణ, డ్రైవింగ్, కంప్యూటర్ ఆపరేటింగ్ వరకు హోంగార్డులు అత్యంత క్రమ శిక్షణతో సేవలందిస్తున్నారు.పోలీసు యూనిఫాం ధరించడం గర్వకారణం. శాఖ ప్రతిష్టను పెంచేలా అందరం సమిష్టిగా, క్రమశిక్షణతో పనిచేద్దాం,అని పిలుపునిచ్చారు. జిల్లాలో హోం గార్డుల సంక్షేమం కోసం మెరిట్ స్కాలర్‌షిప్‌లు, ప్రోత్సాహ కాలు, రివార్డులు అందజేస్తున్నట్లు వెల్లడించారు. హోంగార్డుల గ్రీవెన్సుల స్వీకరణ, వెంటనే స్పందన,వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ ప్రత్యేక దర్బార్ నిర్వహించారు.



# ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

### ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యచరణను రూపొందించి దానిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లలో ప్రమాదాల నివారణకు సంబంధించి చేపడుతున్న చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. విద్యుత్ శాఖ పరిధిలో ఎలాంటి ప్రమాదంలో జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.




## అంగరంగ వైభవంగా
# లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు..

రాష్ట్రంలోని చరిత్ర ప్రసిద్ధ ఆలయాల్లో భక్తరపల్లి, జిల్లడగుంట, లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వామి, బ్రహ్మోత్స వాలు,నవంబర్ 30 నుండి డిసెంబర్ 8 వరకు వైభవంగా జరుగుతున్నాయి.

04

మడకశిర రూరల్ న్యూస్

ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున వేకువజాము నుండే భక్తులు మహిళలు, చన్నీటి స్నానం ఆచరించి ఉపవాసంతో భక్తి శ్రద్ధలతో పలు రకముల పుష్పములతో జ్యోతులను తయారుచేసి మోసుకొని భక్తరహల్లి, జిల్లడగుంట,ఆలయాలను చేరుకుని లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వామి, ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి వారి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు.

# డిప్యూటీ ఎంపీడీవో ఏ గౌస్ సాహెబ్ బాధ్యతలు స్వీకరణ



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీలో గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఏ గౌస్ సాహెబ్ పదోన్నతి పై శనివారం వజ్రకరూర్ మండల పరిషత్ కార్యాలయ డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. గ్రామ సచివాలయ నిర్వహణ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. సచివాలయ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరికి పౌర సేవలు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తానని డిప్యూటీ ఎంపీడీవో ఏ. గౌస్ సాహెబ్ తెలిపారు. వజ్రకరూర్ ఎంపీడీవో శివాజీ రెడ్డి, ఉప ఎంపీడీవో దామోదర్ రెడ్డి, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు శు భాకాంక్షలు తెలిపి అభినందించారు.

# స"కల"కళా వల్లభుడా!?

▸▸ మొదటి పేజీ తరువాయి

అలాంటి చోటే ఓ జిల్లాకు ఉన్నత రెవెన్యూ అధికారి అయి ఉండి కూడా తన సెల్ ఫోన్ లో ఆన్లైన్ రమ్మీ వారి పక్కనే కూర్చుని దర్జాగా ఆడుతూ జిల్లా పరువును అప్పట్లోనే బజారుకీడ్చాడు. అయితే అంత పని చేసిన ఆ అధికారి పట్ల అప్పటి కలెక్టర్ కంటి తుడుపు చర్యలతో షోకాజ్ నోటీస్ జారీ చేసి చేతులు దులుపుకోవడంతో దళిత సంఘాల నాయకులు జేఏసీగా ఏర్పడి చర్యలు తీసుకోవాలని ఆందోళనలు చేసిన సంఘటనలు కోకోల్లలే. ఇది గతం పూర్తిగా జరిగిపోయినదే అయితే ఇప్పటికైనా అధికారిలో మార్పు వచ్చిందా అంటే లేదనే ఆయన పని చేస్తున్న శాఖనుండే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సకల కళ వల! రెవెన్యూ శాఖలో మండల రెవెన్యూ అధికారులు, కిందిస్థాయి సిబ్బంది తల మునకలవుతూ ఒకవైపు కోర్టు కేసులు మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నానా తంటాలు పడుతుంటే అట్టి పలువురు అధికారుల నుండి కూడా నెలసరి మామూళ్ల ఆరోపణలు మూటగట్టుకుంటున్నాడు. జిల్లాలో ఎంతో హుందాగా ఉండాల్సిన ఆ ఉన్నత రెవెన్యూ అధికారి రోడ్డుకెక్కి అది కూడా కృష్ణ కళా లలిత కళాపరిషత్తులలో గానా భజానా చేయడమే కాకుండా తన యూట్యూబ్ ఛానల్ లో తన ప్రోగ్రామ్స్ లైక్ చేయాలంటూ కామెంట్ పెడుతూ ఉండడం పై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా నిజాయితీకి మారుపేరుగా జిల్లాలో పనిచేస్తున్న ఓ ఆనంద్ ఆ రెవెన్యూ ఉన్నతాధికారి విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నాడు అన్నదానిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే కాకుండా ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారం కూడా తన సొంత ఇంటి మనుషులతోనూ కొత్త చిక్కులు తెచ్చి పెడుతూ, ఆ రెవెన్యూ శాఖ జిల్లా పరువు ప్రతిష్టలను మరింత దిగజార్చేలా తయారవుతుందని తెలిసింది. ఇక్కడి మరో కొసమెరుపు ఏమిటంటే ఆయన చేపడుతున్న గానా బజానా కార్యక్రమాలకు కేవలం మహిళలను ఆహ్వానిస్తూ మరో రకమైన ఆనందాన్ని పొందుతున్నారని తెలుస్తుంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇలాంటి రెవెన్యూ ఉన్నతాధికారుల విషయంలో కాసింత స్పందించి నిఘా నేత్రాల ద్వారా వక్ర, అక్రమ, అవినీతి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు జిల్లా వాసులు కోరుతున్నారు. ఆర్ రెవెన్యూ కళ కళ వల్లభుడికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను "మేజర్ న్యూస్ " మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.

# తహశీల్దార్ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు బడుగు బలహీన వర్గాల భాగ్య విధాత, యావత్ దేశానికి దిక్సూచి భారతరత్న డా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, వారి జీవితం ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకం అని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తహసిల్దార్ బి అనిల్ కుమార్ పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో మహనీయునికి కార్యాలయ సిబ్బందితో కలిసి తహసిల్దార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ అనుసరణీయం అని, అత్యున్నత భారత రాజ్యాంగం రచించి బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాల ప్రజలకు వారి హక్కుల పరిరక్షణకు, పాటించాల్సిన విధులు, ఆదేశ సూత్రాలు తదితరాలు అందులో పొందుపరచి అండగా మార్గదర్శకులయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ లు గురుబ్రహ్మ, మధుసూదన్ రావు, ఆర్ఐ నాగేష్, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి విగ్రహం చేయిని ధ్వంసం చేసిన ముద్దాయిని అరెస్టు చేసిన పోలీసులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం బస్టాండ్ ఎదురుగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం యొక్క కుడి అరచేతిని పాక్షికంగా ధ్వంసం చేసిన ముద్దాయి అరెస్టు చేసిన పోలీసులు సందర్భంగా సిఐ వెంకటరమణ యేసయ్య నాగమధు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కనేకల్ టౌన్ లో మెయిన్ రోడ్డు లో ఆర్టిసి బస్ స్టాండ్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం యొక్క కుడి అరచేతిని కనేకల్ మండలము కలేకుర్తి గ్రామానికి చెందిన బోయ ధనుంజయ్య తండ్రి భీమన్న అను వ్యక్తి మద్యం త్రాగి మాజీ సీఎం విగ్రహంను రాయితో కొట్టగా విగ్రహం కుడి అరచేయి పాక్షికంగా డ్యామేజి అయినందున కనేకల్ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పాటిల్ బ్రాంహానంద రెడ్డి ఫిర్యాదు చేశారన్నారు. అతని పిర్యాదు కనేకల్ పోలీసు స్టేషన్ క్రైమ్ నంబరు 106/2025 యు/ఎస్ 324(2), 196(1) బిఎన్ఎస్ గా కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తు చేపట్టి విచారించగా కనేకల్ మండలము కలేకుర్తి గ్రామానికి చెందిన బోయ ధనుంజయ్య అను వ్యక్తి మద్యం త్రాగి ఉండి, కనేకల్ టౌన్ కు చెందిన వ్యక్తితో మాట్లాడుతూ ఇద్దరి మధ్య మాటమాట పెరిగి, గొడవ ప్రారంభం కాగా సదరు వ్యక్తి పక్కనే ఉన్న విగ్రహంను చూస్తూ తనతో మాట్లాడినందున ఉద్రేకం చెందిన బోయ ధనుంజయ్య ఒక్కసారిగా పక్కనే పడిఉన్న రాయి తీసుకొని విగ్రహం మెట్లు ఎక్కి విగ్రహంను రాయి తో కొట్టగా విగ్రహం కుడి అరచేయి పాక్షికంగా విరిగినది అని తెలిపారు. శనివారం ముద్దాయి బోయ ధనుంజయ్య ను పూర్తిగా విచారించిన అనంతరము అరెస్టు చేసి రాయదుర్గం జుడీషియల్ మేజిస్ట్రేట్ వద్దకు రిమాండ్ నిమిత్తం తరలించి చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ విధంగా చేయడం తప్పు. ఈ విధంగా చేసిన చర్యలు ప్రజాశాంతి కి భంగం కలిగించే అవకాశాలు ఉన్నందున ఇటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు కొరకు కోర్టు వారిని కోరడం జరిగింది అన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీ

**అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం**

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ - మాజీ ఎంపీ**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీ తలారి రంగయ్య, వైసీపీ నాయకులు 69వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్యం స్ఫూర్తిని యావత్ ప్రపంచ ప్రజానీకానికి ప్రజల హక్కులను చాటు చెప్పిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి జరుపుకోవడం మా అదృష్టమని మాజీ ఎంపీ తలారి రంగయ్య కొనియాడారు. ప్రపంచంలో ప్రతి మనిషి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు, కృషి చేయాలని, రాబోయే తరాలకు అంబేద్కర్ ఆశయాలను, వారి స్ఫూర్తిని చాటి చెప్పడానికి ప్రతి పౌరుడు కథం తొక్కాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రజాస్వామ్యానికి పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తి పుస్తకాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్లు ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, మండల కన్వీనర్లు, గోళ్ళ సూరి, ఎమ్మెస్ హనుమంత రాయుడు, పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిపిలు, మారుతమ్మ ఆంజనేయులు, చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు, కన్వీనర్ తిరుమల వెంకటేశులు, జిల్లా కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి, నాయకులు, గుబనపల్లి నాగరాజు, మాజీ మార్కెట్ యాడ్ చైర్పర్సన్ దొడగట్ట నారాయణ, బిక్కి హరి, నిరుగంటి సురేష్, షేక్షావలి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక..

**డి ఈ ఓ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ భవన్లో అకాడమిక్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమావేశం**

అనంతపురం విద్య మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు సూచించారు. శనివారం డీఈవో అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్ లో అకాడమిక్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. వందరోజుల కార్యాచరణను పక్కాగా అమలు చేయాలన్నారు. జిల్లా అకాడమిక్ ఫోరం సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని ఏవిధంగా మెరుగుపరచాలి, ఎవరు ఏ విధంగా పనిచేయాలనే విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు, డిప్యూటీ డిఇఓలు శ్రీనివాసులు, మల్లారెడ్డి, డిసీఈబి కార్యదర్శి గంధమనేని శ్రీనివాసులు, ఎంఈఓ లు పాల్గొన్నారు.

# వాజపేయి విగ్రహావిష్కరణకు మంత్రి సవితమ్మకు ఆహ్వానం



గోరంట్ల , మేజర్ న్యూస్ : భారతరత్న భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కు జిల్లా బిజెపి అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ఆహ్వాన పత్రికను అందజేశారు. పెనుకొండలోని మంత్రి నివాసం ఆమెను కలసి ఈ నెల 11 తారీఖున ధర్మవరం పట్టణంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి విగ్రహం ను ఏర్పాటు చేయనునమని ఈ కార్యక్రమంలో పలు పంచాకోవాలని ఆమెను ఆహానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ లక్ష్మి నారాయణ, అసెంబ్లి కన్వినర్ బొట్టు శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# శిర్పి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని శిర్పి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ పాల్గొని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్య చికిత్సలు నిర్వహించి బిపి, హెచ్ బి చెక్ చేశారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులను గర్భిణీ స్త్రీలను హాస్పిటల్ కాన్పు కావాలని, ఇంటిదగ్గర ప్రసవాలు మంచిది కాదని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు టిడి, వాక్సినేషన్, వ్యాధి నిరోధక టీకాలు, సంబంధించి అవగాహన కల్పించడం జరిగినది. రక్తపోటు, చక్కర వ్యాధి, వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడు మందులు ఇవ్వడం జరిగినది, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఇంటికి అందించే సరుకులు, బియ్యము, కంది బ్యాళ్లు, నూనె, బాల సంజీవని కిట్, కిట్టులో ప్రతినెల సరిపడు, కోడిగుడ్లు, పాలు, చిక్కి, ఖర్జూరం, బెల్లం, అటుకులు, రాగి పిండి, డాక్టర్ ద్వారా పంపిణీ చేయడం, అంగన్వాడి కేంద్రంలో ప్రతినెల పంపిణీ చేయడం, గొంతు నొప్పి, దగ్గు, జలుబు, జ్వరాల సంబంధించి ముందస్తు జాగ్రత్తగా సలహాలు సూచనలు తీసుకోవాలని ప్రజలందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా రవికుమార్, హెల్త్ సూపర్వైజర్ కె వెంకటరమణ, ఏ ఎన్ ఎం బి రుక్మిణి, ఎంఎల్హెచ్పీ, భార్గవి, హెల్త్ అసిస్టెంట్ గోవిందరాజులు, అంగన్వాడి వర్కర్స్, అనసూయమ్మ, కవిత, ఆశ వర్కర్ ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయించాలి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలంలో ఎరువుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ సత్యనారాయణ, ఏడిఏ, ఉరవకొండ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎరువులను ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలని, ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. అనుమతి లేని ఎరువులు విక్రయించరాదని అలా చేసిన యెడల చట్టరీత్య చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. రబీ సీజన్ కు ఎరువుల నిల్వల అందుబాటు, పై ఆరా తీశారు. ఒకే రైతుకు అవసరం మించి యూరియా అమ్మిన, ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే ఎరువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం అన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో

# ఉద్యోగం పేరిట

### రూ.12 లక్షల మోసం.. న్యాయం కోసం జిల్లా ఎస్పీని ఆశ్రయించిన యువకుడు!!




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** ఉద్యోగం కోసం ఎంతగానో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువకుడి అమాయకాన్ని అవకాశంగా మార్చుకుని, యూనివర్సిటీలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి 12 లక్షల రూపాయలు దోచుకున్న ఘటన అనంతపురం నగరంలో వెలుగులోకి వచ్చింది. బాధితుడు తీవ్ర ఆవేదనతో జిల్లా ఎస్పీని ఆశ్రయించడంతో కేసు కొత్త మలుపు తిరిగింది. ఉద్యోగం హామీ,,నమ్మిన యువకుడు!!

అనంతపురం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే యువకుడికి, ఒక వ్యక్తి "ఎస్.కె.యూ యూనివర్సిటీలో ఉద్యోగం ఇప్పిస్తాను" అని నమ్మబలికాడు. పెరుగుతున్న నిరుద్యోగం మధ్య ఈ అవకాశం నిజమేననుకుని, నమ్మకంతో అతడికి 12 లక్షల రూపాయలు అప్పు చేసి ఇచ్చాడు. ఉద్యోగం లేదు.. డబ్బులు ఇవ్వమంటే బెదిరింపులు!

పొట్టను చేత పెట్టుకుని ఇచ్చిన డబ్బుల బదులు ఉద్యోగం రాకపోగా, బాధితుడు గత ఒక సంవత్సరం రోజులుగా ఆ వ్యక్తి వెనుక తిరుగుతున్నాడని చెబుతున్నాడు. డబ్బులు ఇవ్వమంటే, "నీకు దిక్కున్న చోట చెప్పుకో" అనేలా బెదిరింపులకు కూడా పాల్పడుతున్నట్లు బాధితుడు ఆరోపించాడు.

**జిల్లా ఎస్పీని ఆశ్రయించిన బాధితుడు :** తీవ్ర ఆవేదనతో ఉన్న బాధితుడు నేరుగా జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్,నీ కలసి తన వేదనను వివరించాడు. వెంటనే స్పందించిన ఎస్పీ కేసును రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు రిఫర్ చేశారు.

**కేసు నమోదు, దర్యాప్తు:** రెండవ పట్టణ ఎస్సై రుషింద్ర బాబు కేసు, నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధితుడి డబ్బులను మోసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. **ఉద్యోగాల పేరుతో మోసగాళ్లపై అప్రమత్తం అవ్వాలి, పోలీసుల హెచ్చరిక :** ప్రైవేట్ లేదా ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి భారీగా డబ్బులు దోచుకునే మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇలాంటి వలల్లో చిక్కుకోకుండా జాగ్రత్తగా ఉండాలని,ద"ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగేవారిని నమ్మొద్దు" అని పోలీసులు ప్రజలకు హితవు తెలిపారు.

## సచివాలయం తనిఖీ



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారతరత్నం డా బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్ ఉంతకల్ గ్రామాన్ని సందర్శించి సచివాలయం సిబ్బందితో కౌశలం, సిటిజన్ ఈ కేవైసీ, సర్వేలపై సమీక్ష నిర్వహించామని ఆయన తెలిపారు. గ్రామములో బొమ్మనహాలు గుంతకల్లు రహదారిలో కల్వర్టు డ్యామేజ్ అయినందున తాత్కాలికంగా పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా డ్యామేజీ ఉన్న ప్రాంతంలో రాళ్లు అడ్డంపెట్టి ఎర్రటిగుడ్డ ఏర్పాటు చేశామన్నారు.

## వందరోజుల కార్యాచరణను సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలన్న లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ వందరోజుల కార్యాచరణను తీసుకొచ్చిందని పదో తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ 2 తిమ్మప్ప సూచించారు. శనివారం ఎంఈఓ 2 తిమ్మప్ప వజ్రకరూర్ ఏపీ మోడల్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల అభ్యసన అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న నూరు రోజుల కార్యాచరణ ప్రణాళికలను పరిశీలించారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. విద్యార్థులకు, సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు తెలియజేశారు. మార్చి 12వ తేదీ వరకు కార్యాచరణ మార్గదర్శకాలు అమలులో ఉంటాయని, రెండో శనివారం, ఆదివారం, ఇతర సెలవుల్లో ఈ కార్యక్రమం అమలు చేయాల్సి ఉంటుందని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ రవిచంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని జెసి అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జేసీ నివాసంలో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలపై ఇచ్చిన అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. సంబంధిత అధికారులతో సమస్య పరిష్కారం కోసం చర్చించారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ సమస్యలను అర్జీలతో ఎమ్మెల్యేకు సమర్పించారు. సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ప్రజలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హత్య కేసులో భార్యా భర్తలు అరెస్టు

### బంగారు ఆభరణాల కోసం ఇంటి ఓనర్ హత్య



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి పట్టణంలోని గుత్తి ఆర్ఎస్ చెందిన విజయలక్ష్మిని హత్య చేసిన భార్య భర్తలను శనివారం గుత్తి పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుంతకల్లు డి.ఎస్.పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీఐ రామారావు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి వివరాలు తెలియజేస్తూ గత నెల 26వ తేదీ విజయలక్ష్మి ఇంటిలో కనబడలేదని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ రామారావు ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బంది విచారణ చేపట్టగా విజయలక్ష్మి ఇంటిలో బాడుగకు ఉన్న రాము అలీసమ్మ ఇద్దరు దంపతులు డబ్బు అవసరం నిమిత్తం ఇంటి ఓనర్ తమ పొలంలో నుండి వస్తున్న విజయలక్ష్మిని పట్టుకొని కంపచెట్లల్లోకి లాకెళ్లి ఆమె మెడలో ఉన్న బంగారు చైను చెవిలో ఉన్న కమ్మలు సెల్ ఫోను తీసుకొని ఆమెను గొంతు నలిపి హత్య చేశారన్నారు. అదేరోజు నిందితులు చనిపోయిన విజయలక్ష్మిని ఆటోలో తీసుకెళ్లి గుంతకల్లు మండలం వైటిచెరువులో పడేసినట్లు తెలిపారు. అదేరోజు సాయంత్రం మృతురాలు విజయలక్ష్మి కి చెందిన బంగారు ఆభరణాలు కోస మట్టం ఫైనాన్సో తాకట్టు పట్టినట్లు పోలీసుల విచారణలో తెలిందన్నారు. అంతేకాకుండా వీళ్లు గతంలో పనిచేసే పసువుల విజయలక్ష్మి ఇంట్లో బంగారు చైను దొంగలించి తాకట్టు పెట్టి డబ్బులను అవసరాలకు వాడుకున్నట్లు వారు తెలిపారు. హత్యకు ఉపయోగించిన ఆటోను వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులైన భార్యాభర్తలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు వారు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అంటూ మండలంలోని మురడి పంచాయతీలో భీమ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశలను కొనసాగించాలంటూ బీమ్ సేవా సమితి సభ్యులు అన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగప్ప, బసవరాజు, పెద్ద ఎత్తున భీమ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని జెసి స్వగృహం నందు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. దాదాపు రూ.15 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జేసీ పంపిణీ చేశారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మూల విరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వినియోగము, అన్న ప్రసాద సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద్ స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకలు చేయించుకుని మొక్కుబడులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, ధర్మకర్త మండలి, అన్నదాన కమిటీ సభ్యులు చైర్మన్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ గ్రామంలో బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వై ఆనంద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిటి పెన్నిధి మా ఆరాధ్య దైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. భారత దేశంలో అంటరానితనాన్ని కూకటి వేళ్ళతో పేకలించాలని దళిత గిరిజనుల బీసీలు మైనార్టీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని నిర్మించి మనకు ఎన్నో హక్కులను కల్పించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అన్నారు. తెలుగుదేశం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వన్నూరుస్వామి. ఘనంగా నివాళులర్పించడమైనది. ఈ కార్యక్రమానికి ఆర్డిటి టీచర్ కొల్లప్ప, ఆర్డిటి కమిటీ ప్రెసిడెంట్ తిప్పయ్య, పెద్దింటి చిన్న వన్నూరు స్వామి, కాలనీ యువకులు యూత్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీలకు చిన్న హొతూర్ విద్యార్థిని ఎంపిక




**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు చిన్న హొతూర్ లో 8వ తరగతి చదివే విద్యార్థిని ఆర్. వీణ ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, పిడి ప్రభాకర్ శనివారం తెలిపారు. పిడి ప్రభాకర్ మాట్లాడుతూ గత నవంబర్ 28,29,30 తేదీలలో అనకాపల్లి జిల్లా లంకల పాలెం లో జరిగిన అండర్ 14 ఖో ఖో బాలికల విభాగంలో అనంతపురం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆర్. వీణ మంచి క్రీడ ప్రతిభను కనబరిచినట్లు చెప్పారు. ఈస్ట్ గోదావరి, చిత్తూరు, విశాఖపట్నం వంటి జట్లతో క్రీడా స్ఫూర్తిని కనబరిచిన ఆర్. వీణ జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ జట్టును విజయతీరాలకు చేర్చి పాఠశాలకు గొప్ప గుర్తింపును తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నారాయణస్వామి ఆమెను అభినందించి క్రీడా దుస్తులను బహుకరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు.

## ఉరవకొండ ఉప ఎంపీడీవో గా షేక్ మొహమ్మద్ రఫీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాచానపల్లి గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి గా కొనసాగుతున్న షేక్ మొహమ్మద్ రఫీ శనివారం ఉరవకొండ ఉప ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. రాచానపల్లి గ్రేడ్1 పంచాయతీ కార్యదర్శి గా విధుల్లో ఉన్న షేక్ మొహమ్మద్ రఫీ ఉప ఎంపీడీవో గా పదోన్నతి పొంది ఇక్కడికి వచ్చారు. ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి బాధ్యతలు ఈయనకు అప్పగించారు. ఎంపీడీవో రవి ప్రసాద్, ఏవో శంకర్, జూనియర్ సహాయకులు జావేద్, కార్యాలయ సిబ్బంది డిప్యూటీ ఎంపీడీవో షేక్ మొహమ్మద్ రఫీని అభినందించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ వర్ధంతి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలి : చైర్‌పర్సన్

**జిల్లా ప్రజా పరిషత్‌లో అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం**

**ప్రతి ఉద్యోగి రాజ్యాంగబద్ధంగా పని చేయాలి..**

**సమాజ మార్పుకు అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శనం**



అనంతపురం న్యూ టౌన్ మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ భవనంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చైర్పర్సన్ బోయగిరి జమ్మ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన విశిష్ట సేవలను స్మరించారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రాజ్యాంగబద్ధంగా, బాధ్యతాయుతంగా పనిచేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలు ప్రతి ఉద్యోగి పనిచేయాలి అని సూచించారు. ప్రజల సమస్యలను సమయానికి గుర్తించి పరిష్కరించడం పరిపాలనా వ్యవస్థ యొక్క ప్రధాన బాధ్యత అని చైర్పర్సన్ సూచించారు, పారదర్శకత సేవాభావం, నిబద్ధత వంటి అంశాలు ప్రజాసేవలో తప్పనిసరి కావాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన విధానాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జి. వెంకట సుబ్బయ్య, మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన ఆలోచనలు, ఆయన ప్రవేశపెట్టిన రాజ్యాంగ విలువలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు ఈ సందర్భంగా సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు పెట్టి నివాళులు అర్పించారు. అనంతరం చైర్పర్సన్ రాజ్యాంగ స్ఫూర్తిని మరింత బలపరచేలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## హరిహర పుత్ర అయ్యప్ప శరణు ఘోషలతో మార్మోగిన

**భక్తి శ్రద్ధలతో ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం**





రాప్తాడు మేజర్ న్యూస్ : హరిహర పుత్ర జ్యోతి స్వరూప స్వామియే శరణమయ్యప్ప అం టూ శరణు ఘోషలతో రాప్తాడు మార్మోగింది శనివారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మాలదారులు ఘనంగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా గురు స్వామి వెంకట్ రాముడు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో అలంకరిం చారు అనంతరం మాల వేసుకున్న స్వాములు అంద రూ అయ్యప్ప శరణు ఘోషలతో జ్యోతులు, దీపాలతో, నృత్యాలతో పైట తుళ్ళి ఆడుకుంటూ గ్రామ పురవీధు ల గుండా స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులందరూ మొక్కులు తీర్చు కున్నారు ఈ కార్యక్రమంలో గురు స్వాము లు అయ్యప్ప మాలనాదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహయ్య



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విగ్రహానికి అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.







## అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

జ్యోతుల అనంతరం వైభవంగా నిర్వహించే భూతప్పల ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, తమిళనాడు,తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున రావడంతో భక్తరహళ్లి గ్రామం జనసంద్రంతో నిండిపోయింది. తదనంతరం భూతప్పల ఉత్సవాలలో భాగంగా వారి పాద స్పర్శ కోసం శ్రీమంతులు, పేదవారు, చదువుకున్నవారు, నిరక్షరాస్యులు, కులం మతం అనే బేద భావం లేకుండా అందరి భక్తులది ఒకటే కోరిక ఒకటే సంకల్పం భక్తి విశ్వాసాలతో చన్నీటి స్నానం చేసి తెల్లటి వస్త్రాలు ధరించి నేలపై బోర్ల పడుకున్నారు. అనంతరం భక్తాదులపై నుండి భూతప్పలు నృత్యాలు చేసుకుంటూ వారిపై నడుచుకుంటూ వెళ్లగానే తమకు ఉన్న సమస్యలు,,రోగ విముక్తి,సంతాన ప్రాప్తి, మనశ్శాంతి ఆయురారోగ్యాలతో భూతప్పల కృపా కటాక్షం, తమపై ఉంటుందనే నమ్మకం, భక్తి భావంతో దండం పెట్టి అక్కడి నుండి ఆలయానికి చేరుకుని ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజ మరియు ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు వారి వారి మొక్కుబడుల మేరకు కొబ్బరికాయలు,,అరటి పండ్లు, వేరుశెనగ కాయలు,చిరుధాన్యాలు,ఆలయ గోపురాల పైకి విసిరి మొక్కుబ డులను తీర్చుకున్నారు. మరియు శనివారం రోజు జరిగిన ఉత్సవాలలో భాగంగా..తలనీలాలు పూల పల్లకి కార్యక్రమాల వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తాదులకు ఆలయ అర్చకులు స్వామివార్ల కృపా కటాక్షం దర్శన భాగ్యం కలిగించి ఫల,పుష్ప, ప్రసాద,వినియోగం జరిపిం చారు. భక్తాదులకు ఆలయ కమిటీ, ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉత్సవాలకు వచ్చే భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ మరియు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వా మి,మడకశిర పోలీస్ సిబ్బంది, ఆలయ వాలంటరీలు,భక్తాదులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించారు.

## కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా

**కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా**

**17మందికి రూ.11లక్షల చెక్కులు పంపిణీ**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా.. అండగా ఉంటానని... కార్యకర్తలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా ఇచ్చారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాప్తాడు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం శనివారం నిర్వహించారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు , ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటి మీద చర్చించారు. నాయకులు, కార్యకర్తలకు స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. కొందరు నాయకులు పలు అంశాలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, గతంలో జరిగిన పరిణామాలు వంటివి ఆమెకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సునీత స్పందిస్తూ కార్యకర్తల కష్టంతోనే నేడు పార్టీ అధికారంలో ఉందని.. మీరే లేకుంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్కర్ని విస్మరించబోమన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా.. ప్రభుత్వ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. పక్కన ఎవరితోనో మీ బాధలు చెప్పుకుంటే తీరవని.. సమస్య తన దృష్టికి తీసుకు వస్తే దానికి పరిష్కారం చూపించవచ్చ న్నారు. మీకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు.రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు, 11లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమతి లేని ఎరువులు విక్రయిస్తే చర్యలు

**ఇంటర్నల్ స్క్వాడ్ సత్యనారాయణ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ అనుమతులు లేని ఎరువులను ఫర్టిలైజర్ దుకాణాల్లో విక్రయిస్తే చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని ఇంటర్నల్ స్క్వాడ్, ఉరవకొండ ఏడీఏ సత్యనారా యణ ఎరువుల దుకాణాదారులను హెచ్చరించారు. పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలతో పాటు 74 ఉడేగోళం సొసైటీని శనివారం ఆయన మండల వ్యవసాయాధికారి అహమ్మద్ భాష తో కలిసి తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. అలాగే విత్తనాలు కూడా నాణ్యమైనవి ఇవ్వాలని, నాసిరకం విత్తనాలు ఇచ్చినట్లు మా దృష్టికి వచ్చినా, మీరు తెచ్చిన స్టాకు వివరాల కోసం "ఫారం ఓ" దుకాణంలో ఉంచక పోయినా, ఈ పాస్ ద్వారా రైతులకు ఎరువులు ఇవ్వకుండా నిబంధనలను అతిక్రమించినా, దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని ఆయన హెచ్చరిం చారు. అంతకు ముందు ఆయన ఆయా ఫర్టిలైజర్ షాపుల రికార్డులను పరిశీలించారు.

## భావితరాలకు ఆదర్శం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావితరాలకు ఆదర్శనీయమని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. ఎస్‌ఎస్పిడిసిఎల్ పరిధిలోని అనంతపురం సర్కిల్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమ సమాజ స్థాపనకు ఎనలేని కృషి చేశారని, సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు ఆయన కృషి అభినందనీయమని తెలిపారు. సంస్థ ఉద్యోగులు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి తమవంతు చేయూతనందించాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఐటి పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, ఎం. ఉమాపతి, జనరల్ మేనేజర్ వి. విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పద్మనాభ పిళ్ళై, రవి శంకర్, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదను నివారించండి..

**కమిషనర్ బాలస్వామికి డిప్యూటీ మేయర్ విజయ భాస్కర్ రెడ్డి పలువురు కార్పొరేటర్లు విన్నపం**



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంత నగరంలో అధికంగా ఉన్న కుక్కల బెడదను ఎలా నివారిస్తున్నారో.. అదేవిధంగా కోతుల బెడదను కూడా నివారించాలని డిప్యూటీ మేయర్ విజయభాస్కర్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు కోరారు. శనివారం వివిధ సమస్యలకు సంబంధించి వారు కమిషనర్ బాలస్వామిని కలిసి చర్చించారు. ఆయా సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపుతామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు.



## దేశానికి దిక్సూచి.. నిత్య స్ఫూర్తి ప్రదాత డా.బి.ఆర్.అంబేద్కర్

**-69వ వర్ధంతిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**- పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు బడుగు బలహీన వర్గాల భాగ్య విధాత, యావత్ దేశానికి దిక్సూచి.. భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, జీవితం ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని,ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘాల నాయకులు, సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ రచించిన అత్యున్నత భారత రాజ్యాంగం రచించి బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాల ప్రజలకు హక్కుల పరిరక్షణకు, పాటించాల్సిన విధులు, ఆదేశ సూత్రాలు తదితరాలు అందులో పొందుపరచి అండగా మార్గదర్శకులయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలిచారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నా కూడా తన పాఠశాల విద్య పూర్తి చేసి, ఇతర దేశాలైన యుకె, లండన్ లలో కూడా ఉన్నత విద్యాభ్యాసం చేసిన నిత్య కృషీవలుడు అని అన్నారు. జిల్లాలో ముఖ్యముగా ఎస్సీ ఎస్టీ, ఇతర కమ్యూనిటీలలో చిన్న వయసులోనే పిల్లలకు పెళ్లి చేస్తున్నారని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వారిని చదువుకునే వయసులో తప్పక చదివించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి ఖుష్బూ కొఠారి, ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్, ఏఎస్‌డబ్ల్యూవోలు ఎస్.రామునాయక్,శ్రీనివాసులు,రామ్మోహన్, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు, పలువురు అధికారులు, సిబ్బంది, సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని నగరంలోని జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి మాలమహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు అనంతపురము, సత్యసాయి జిల్లాల అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పూలకుంట చియ్యేడురాము,జిల్లా కార్యదర్శి నీలూరు సురేష్ బాబు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దళితరత్న ఓబులేసు,అనంతపురం నగర అధ్యక్షులు మాల సత్య నగర కార్యదర్శి సలవధి జయరాం, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు కర్నాటి విజయ్ కుమార్,మున్నానగర్ ఉరుములు తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పంతులచెరువు గ్రామంలో పంచాయతీ కార్యాలయం నిర్మాణపనులను శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యేకి కన్వీనర్ రాజశేఖర్ ఎంపీడీవో అశోక్ రెడ్డి, ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి ఘనస్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం ప్రజాసంరక్షణతో పాటు అభివృద్ధి పనుల్లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సింగల్ విండో ప్రెసిడెంట్ కమ్మల వెంకటరమణ, సర్పంచ్ స్వర్ణలత, మాజీ ఎంపీపీ మాబుసాబ్, తనకల్లు మార్కెట్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు. మాజీ వైస్ చైర్మన్ అశ్వర్థనాయుడు, సర్పంచ్ నాగరాజు, చెవిటి శ్రీనివాస్ రెడ్డి, మండల బీసీ అధ్యక్షుడు కదిరి సాని దేవేంద్ర గౌడ్, కిరణ్ నాయుడు, సతీష్ చౌదరి,గిరి నాథ్ రెడ్డి, అంజనేయ దాస్, జింక లక్ష్మీనా రాయణ, దేవలం వేణు, నాగార్జున, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయింది



- రూ.250 కోట్లతో కదిరి బైపాస్ రోడ్డును నిర్మించి ట్రాఫిక్ కష్టాలను తీరుస్తున్నాం
- ప్లే ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట
- ఎమ్మెల్యే కందికుంటకు క్రేన్ తో గజమాల వేసి స్వాగతం పలికిన నాయకులు



**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుల్లెట్ ట్రైన్ స్పీడ్ తో అభివృద్ధి, సంక్షేమాన్ని చేస్తున్నారని.. ఇది చూసిన జగన్మోహన్ రెడ్డి మైండ్ బ్లాక్ అయిందని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఎద్దేవా చేశారు. శనివారం కదిరి పట్టణ సమీపంలోని కౌలేపల్లి వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ప్లే ఓవర్ బ్రిడ్జి ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే కందికుంట సందర్భంగా కూటమి నాయకులు క్రేన్ తో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఫ్లై ఓవర్ ను ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. మారుతున్న ట్రాఫిక్ అవసరాలు కనుగుణంగా రహదారులకు మెరుగుపరచాలన్న క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసి లెవెల్ క్రాసింగ్ ఉండకూడదన్న ఉద్దేశంతో ప్లే ఓవర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గడచిన టిడిపి బిజెపి కూటమి ప్రభుత్వం రెండు ఓవర్ బ్రిడ్జిలను మంజూరు చేసిందని అందులో ఒకటి కౌలేపల్లి అయితే, రెండవది కుటాగుల్ల, జోగన్నపేట వద్ద రైల్వే క్రాసింగ్ బ్రిడ్జి ఇప్పటికే పూర్తి చేసి వాడికలోకి తీసుకువచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలు భూ సమస్య కారణంగా ఆగిందని, ఎమ్మెల్యేగా బాధ్యత తీసుకొని రైతులతో చర్చించి సమస్యను పరిష్కరించామన్నారు. రూ.56 కోట్లతో జరుగుతోందని ఈ కారణం గానే ప్రయాణం మెరుగు పడిందన్నారు. గడచిన 18 నెలలు సమస్యను పరిష్కరించి ఈ ఫ్లై ఓవర్ ను పూర్తిచేశామని ఎమ్మెల్యే తెలిపారు. కుటాగుల్ల వద్దనున్న ఆర్ఓబికి కొన్ని చిక్కుముడులు ఉన్నాయని, వాటిని పరిష్కరించి కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన క్రిష్ కంపెనీ సిబ్బందికి, అలాగే కాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడుకు నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. 250 కోట్లతో కదిరి బైపాస్ రోడ్డు నిర్మించి ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరుస్తున్నామని, కానీ అనంతపురం రోడ్డులో వైసీపీ నాయకులు అడ్డంకులు సృష్టించారని ఇది తాత్కాలికమేనని వాటిని గంట పదంగా బైపాస్ ను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం వారి, బాధ్యత గా తీసుకొని పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆగదని తెలిపారు. తిరుపతి పరకా యమని లో చోరీ జరిగితే చిన్న చోరీ అని జగన్మోహన్ రెడ్డి చెప్పడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి మీడియాలో మాట్లాడుతున్న తీరని చూసి ప్రజలంతా నవ్వుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తికి జిల్లా ఎస్పీ జగదీష్ ఘన స్వాగతం!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి గౌరవ జస్టిస్ బి.ఎస్. భానుమతి గారిని జిల్లా అధికారులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు.స్థానిక ఆర్&బి అతిథి గృహంలో జరిగిన ఈ మర్యాదపూర్వక సమావేశంలో జిల్లా ఎస్పీ పి. జగదీష్ ,గౌరవనీయ న్యాయమూర్తికి పూల మొక్కను అందించి స్వాగతం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్ , జిల్లా జడ్జి శ్రీ ఈ. భీమారావు, కూడా జస్టిస్ భానుమతి గారిని కలుసుకుని ఆతిథ్యాన్ని అందించారు.జిల్లాలో న్యాయ, పరిపాలన, శాంతి భద్రతా వ్యవస్థల పురోగతిపై సత్సంవాదం జరగగా, జిల్లా అధికారులతో జస్టిస్ భానుమతి గారు స్నేహపూర్వకంగా చర్చలు సాగించినట్లు సమాచారం.న్యాయ వ్యవస్థ బలోపేతం, ప్రజా సేవలు, న్యాయ సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై అధికారులతో సమీక్షించిన తర్వాత ఆమె తదుపరి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.అనంతపురం జిల్లా అధికారులు గౌరవ న్యాయమూర్తికి అందించిన మర్యాద, ఆతిథ్యం స్థానికంగా విశేషంగా నిలిచింది.

# రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం చేయాలి

**భూసేకరణను త్వరగా పూర్తి చేయండి**

**బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఐటి పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్తు పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం ఆర్.డి.ఎస్.ఎస్ కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో క్లిన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

# రామగిరి ఎంపీపీ ఎన్నికకు 5వ ' సారీ' నేనా?

- ఈనెల 11న ఎన్నిక
- ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారులు పోలీసు యంత్రాంగం

రామగిరి మేజర్ న్యూస్: రామగిరి ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎన్నికల అధికారి సంజీవయ్య పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీటీసీలతో సమావేశం ఏర్పాటు చేసి ఎంపీపీ ఎన్నిక నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ సభ్యులందరూ హాజరుకావాలని ఇప్పటికే అధికారులు ఆహ్వానించారు. అయితే ఇప్పటివరకు నాలుగు సార్లు ఎన్నిక నిర్వహించగా కోరం లేక వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం ఐదోసారి ఎన్నికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో టిడిపి వైసిపి పార్టీల మధ్య రాజకీయ వేడి ప్రారంభమైంది. పదిమంది ఎంపీటీసీలు ఉండగా అందులో ఎంపీపీగా ఉన్న నాగమ్మ గత ఏడాది డిసెంబర్ 30న మరణించడంతో ఎన్నిక అనివార్యమైంది. ఐదోసారి ఎన్నిక కూడా జరుగుతుందా లేదా అన్న అనుమానాలు లేకపోలేదు. అక్కడ పరిస్థితులు బట్టి చూస్తుంటే 5వ ' సారీ ' గానే మిగిలిపోతుందన్న అనుమానాలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

**ముందు జాగ్రత్తగా ప్రత్యేక ఏర్పాట్లు....**

ఈనెల 11వ తేదీన రామగిరి ఎంపీపీ ఎన్నిక జరగనుండడంతో



ముందు జాగ్రత్త చర్యగా సీఐ శ్రీధర్ ఎస్సై ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎంపీడీవో తో కలిసి 11వ తేదీన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూలంకషంగా చర్చించారు. గతంలో జరిగిన సంఘటనలు పునరావృత్తం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు సీఐ శ్రీధర్ పేర్కొన్నారు. జరిగే ఎంపీడీవో కార్యాలయం నుండి భారీకేట్లు ఏర్పాటు చేసి ఎంపీటీసీలు మినహా మరి ఎవరిని అక్కడికి ప్రవేశించకుండా జాగ్రత్తలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఈసారి కూడా కోరం లేక ఎన్నిక వాయిదా పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని మండల ప్రజలు పేర్కొనడం గమనార్హం.

# ఘనంగా జరిగిన అయ్యప్పస్వామి లక్షార్చన పూజా కార్యక్రమం

**గురుస్వామి విజయ్ కుమార్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కేశవ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో గురు స్వామి విజయ్ కుమార్, ఆలయ అధ్యక్షులు బండపల్లి జయప్రకాష్, అయ్యప్ప మాల ధారణ భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా లక్షార్చన పూజను వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భజనలు నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి విజయకుమార్ ఆలయ అధ్యక్షుడు బండ్లపల్లి జయప్రకాష్ మాట్లాడుతూ ఆలయంలో 600మందికి పైగా కన్య స్వాములచే ఈ లక్షార్చన పూజ అంగరంగ వైభవంగా అందరి సహకారంతో నిర్వహించడం



ఎంతో సంతోషంగా ఉందని, భక్తి మార్గంలో ఉందని తెలిపారు. తొలుత అయ్యప్ప విగ్రహానికి ప్రత్యేక పూజలతో పాటు వివిధ పూలమాలతో అలంకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం గణపతి, నవగ్రహ, శాంతి హెూమాలు నిర్వహించామన్నారు. అయ్యప్ప విగ్రహానికి నిర్వహించిన అలంకరణ, లక్షార్చన పూజ విశేషంగా భక్తాదులను ఆకట్టుకుందని తెలిపారు. ఈ నెల ఏడవ తేదీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం కార్యక్రమం సాయంత్రం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఐదువేల మందికి పైగా భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5000మంది అయ్యప్ప మాల ధారణ శిష్య బృందం పాల్గొన్నారు.

## కోర్టులో ఉన్న స్థలంలో కాంపౌండ్ గోడ కట్టేందుకు ప్రయత్నిస్తున్నారు

**నా స్థలాన్ని కాపాడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు రత్నశేఖర్ రెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : తన స్థలం వివాదం కోర్టులో ఉందని కాని నా స్థలాన్ని ఆక్రమించి కాంపౌండ్ గోడ కట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని బాధితుడు రత్నశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు రత్నశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని



చక్రవర్తి థియేటర్ సమీపంలోనున్న రత్నశేఖర్ రెడ్డి కి చెందిన స్థలం వెనుక నివసిస్తున్న ఓంప్రకాష్ తన స్థలంలోని కొంత భాగాన్ని ఆక్రమించి కాంపౌండ్ గోడ కట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ స్థలం విషయంపై ధర్మవరం కోర్టులో కేసు కూడా వేశాను. కాని ఓంప్రకాష్ అనే వ్యక్తి దౌర్జన్యంగా నన్ను బెదిరించి నా స్థలంలో కాంపౌండ్ గోడ కట్టేందుకు 10మంది కూలీలను పిలుచుకొని వచ్చి కట్టిస్తున్నాడు అని తెలిపారు. ఈ విషయంపై వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి గోడ కట్టనివ్వకుండా నిలిపివేశారని తెలిపారు. కాని ఓంప్రకాష్ తరచూ నన్ను బెదిరిస్తూ నా స్థలంలో దౌర్జన్యంగా కాంపౌండ్ గోడ కట్టేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తూ నన్ను మనోవ్యాధికి గురి చేస్తున్నారని తెలిపారు. పోలీసులు, ప్రభుత్వ అధికారులు స్పందించి నా స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించేందుకు చూస్తున్న ఓం ప్రకాష్ పై చర్యలు తీసుకొని కోర్టులో కేసు పూర్తి అయ్యేవరకు కాంపౌండ్ గోడ కట్టనివ్వకుండా చూడాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహణ



**హాజరైన రామగిరి సీఐ శ్రీధర్, తహసీల్దార్ సురేష్ కుమార్**

చెన్నేకొత్తపల్లి(మేజర్ న్యూస్)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి వేడుకలు చెన్నేకొత్తపల్లిలో ఘనంగా జరిగాయి. 'అందరివాడు ఉత్సవ సొసైటీ' ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. శ్రీధర్ , తహసీల్దార్ ఏ. సురేష్ కుమార్ హాజరయ్యారు. రామగిరి సీఐ, వి. శ్రీధర్, తహసీల్దార్ ఏ. సురేష్ కుమార్ ఇరువురూ అందరివాడు ఉత్సవ సొసైటీ ప్రతినిధులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో అంబేద్కర్ గారి పాత్ర, రాజ్యాంగం ద్వారా ఆయన అందించిన హక్కులు, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అందరివాడు ఉత్సవ సొసైటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు..

- ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



రామగిరి మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

## ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**-కేసుల పరిష్కారం, నాటుసారాయి నియంత్రణపై ఆదేశాలు**



చెన్నైకొత్తపల్లి:మేజర్ న్యూస్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, అనంతపురం డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య , అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిం టెండెంట్ శ్రీరామ్ శనివారం చెన్నై కొత్తపల్లిలోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా, అధికారులు స్టేషన్‌లో నమోదైన ఎక్సైజ్ నేరాలకు సంబంధించిన కేసుల పురోగతిని సమీక్షించారు. పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి మద్యం అక్రమ సరఫరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎ ఆకస్మిక తనిఖీ, సమీక్షా కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. ఫరూక్ అజాం, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ వి. శివప్రసాద్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

రొద్దం , మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత వర్ధంతి సందర్భంగా బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రొద్దం బాబు ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రసాదించిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాబా, తిప్పన్న, మారుతి, గోపాల్, దాదా పీర్, తదితరులు పాల్గొన్నారు.



## డా బిఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళి

గోరంట్ల, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబూసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన 69వ వర్ధంతి సందర్భంగా



బస్టాండ్ సమీపంలోని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశానికి ఆత్మగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హస్త కళలు స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి బీరె వేణుగోపాల్, ఎస్సి ఎస్సి విజిలెన్స్ మాంటింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్, మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ అజంతుల్లా, యువ నాయకుడు బొబ్బిలి రామ్మోహన్, గిరి, మాజీ ఎంపీటీసీ మునిస్వామి, వర్దప్ప, టౌన్ ప్రెసిడెంట్ సాకే నరసింహులు, శ్రీనివాసులు, రమణప్ప, గంగాధర్, కిష్ట తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో రేపు బీజేపీ మండల సమావేశం

తాడిమర్రి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తాడిమర్రి మండల సమావేశం నేడు మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం నందు జరగనున్నట్లు బీజేపీ మండల కన్వీనర్ దేవర ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీన ధర్మవరంలో జరిగే దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో తాడిమర్రి మండల కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనే అంశంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నట్లు దేవర తెలిపారు. ఈ ముఖ్య సమావేశానికి బీజేపీ ధర్మవరం నియోజకవర్గ బాధ్యులు హరీష్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, మండల స్థాయి నుండి జన సమీకరణ గురించి సమావేశంలో కార్యాచరణ రూపొందించనున్నారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ తప్పకుండా ఈ సమావేశానికి హాజరుకావాలని మండల కన్వీనర్ దేవర విజ్ఞప్తి చేశారు.

# బైక్ రైడర్లకు సత్యసాయి జిల్లా ఎస్పీ కౌన్సిలింగ్

## ప్రతి బైక్ కు రూ.5 వేల నుంచి పదివేల వరకు జరిమానా విధింపు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలో ప్రతి సంవత్సరం ఉరుసు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని, ఉత్సవాల సందర్భం గా యువత పెనుగొండ నుంచి సోమందేపల్లి వరకు బైక్ రైడింగ్ పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లా డారు. ఉత్సవాల సందర్భంగా ఒక సీఐ 8 మంది ఎస్సైలు, పలువురు పోలీసులు రాత్రి 7 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు బైక్ రైడింగ్ కు పాల్పడుతున్న పలువురి యువత బైక్లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. మొదటిసారి రూ. 5000 నుండి 10000 వరకు ప్రతి బైక్ కు జరిమానా విధించి, తల్లిదండ్రుల సమక్షంలో బైక్ రెయిడర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. మళ్లీ రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా అని పెనుగొండ సబ్ డివిజన్ పరిధిలోని సిఐ, ఎస్ఐ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



**నల్లచెరువు ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నల్లచెరువు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు భరత్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలసి నివాళులర్పించారు. భరత్ కుమార్ మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం,న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని,కుల నిర్మూలనకై అట్టడుగు వర్గాల అభ్యున్నతికై జీవితాన్ని ధారపోసిన మహా మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకొని వెళ్లాలని ఆర్థిక వేత్తగా, భారత రాజ్యాంగ నిర్మాతగా.ఈ దేశానికి ఎనలేని సేవ చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రమణ అంజి, తిరుపాలు, వెంకటస్వామి, శ్రీరా ములు, శంకర, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీని వాసులు,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కుర్లి గ్రామంలో ప్రజా దర్బార్

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట




**తలుపుల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతోంది. అందులో భాగంగానే మండలం కుర్లి గ్రామ పంచాయతీ శనివారం ప్రజా దర్బార్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది. ప్రజాదర్బార్ కు తలుపుల మండలం లోని పలు గ్రామాల ఫిర్యాదుదారులు తరలివచ్చి ఎమ్మెల్యేకు తమ సమస్యలపై వినియోగించుకోవడం జరిగింది. గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారిని బారికేడ్లు నిలువరించి అనేక ఇబ్బందులకు గురిచేశారు. నేడు ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలను ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులను చేసుకునేందుకు ఈ ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన కదిరి నియోజకవర్గ శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తలుపుల మండల కన్వీనర్ ముబారక్ మేడ శంకర్, జయచంద్ర, రామ్మోహన్, కొమ్మెర శ్రీను, అన్ని శాఖల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, కుర్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న గ్రామీణ కళలను ప్రోత్సహిద్దాం



**కుందుర్పి(మేజర్ న్యూస్)** అంతరించిపోతున్న గ్రామీణ కళలను ప్రోత్సహిందామని ఆపిలేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్ప పేర్కొన్నారు. నేటి కంప్యూటర్ సమాజంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కళలు అంతరించిపోతున్నాయని, ఎంతోఅర్థవంతంగా తెలుగుతనాన్ని ఉట్టిపడే భావాలతో చూడచక్కగా భారతీయ సాంస్కృతిని మురిపించేలా వస్త్ర అలంకరణతో అలరించే గ్రామీణ కళలు అంతరించి పోకుండా అందరం ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ కళల్లో ఒక్కటైనా కోలాటాన్ని అనేకమంది విద్యార్థులకు అందిస్తున్న ఆపిలేపల్లినివాసి బోయజయన్న ను పాఠశాల బృందం అభినందించింది. ఆయనకు శనివారం పూలమాల దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మెన్ మారుతి,డీలర్ ఓబులేష్ గ్రామప్రజలు ఓబులేష్,లోకేష్,తిమ్మప్ప తథితరులు పాల్గొన్నారు.



# ఏపీ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి అమ్మకాలు జరగాలి

-అనుమతులు లేకుండా కర్ణాటక మద్యం, నాటు సారా, బెల్ట్ షాపుల ద్వారా విక్రయిస్తే కఠిన చర్యలు.

-ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య.

**ధర్మవరం డిసెంబర్ 6, మేజర్ న్యూస్:** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక మద్యం కానీ నాటు సారా కానీ బెల్టు షాపులు కానీ అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. శనివారం ధర్మవరం ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపులో స్కాన్ చేసి అమ్మకాలు జరిగే విధంగా చూడాలి. అదేవిధంగా తరచుగా బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలి అని సూచించారు. అదేవిధంగా బెల్ట్ షాప్ నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీరామ్ మరియు ఎక్సైజ్ సీఐ చంద్రమణి మరియు ఎస్సై నాగరాజు, ఎస్సై చాంద్ బాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 11న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ధర్మవరం రాక

- వాజ్‌పేయి కాంస్య విగ్రహ ఏర్పాటు
- హాజరవుతున్న మంత్రి సత్య కుమార్, కేంద్ర మంత్రులు
- విజయవంతం చేయాలని హరీష్ బాబు పిలుపు





**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈనె ల 11వ తేదీన ధర్మవరం విచ్చేస్తున్నారు. ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మాత్యులు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. వాజ్‌పేయి కాంస్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్ద నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..., వాజ్‌పేయి సేవలు, సమగ్ర భారత నిర్మాణానికి చేసిన కృషి, దేశ రాజకీయాలకు అందించిన విలువలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సారధ్యంలో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నదని వివరించారు. అలాగే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2087 మంది పదో తరగతి విద్యార్థి%-%విద్యార్థినులకు ఉచిత సైకిల్ పంపిణీ జరుగుతుందన్నారు. ఈ మహా కార్యక్రమానికి కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# హంద్రీనీవా కాలువలో పడి యువతి మృతి



**లేపాక్షి మేజర్ న్యూస్:** లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోగల మామిడి మాకులపల్లి గ్రామం వద్ద ఉన్న హంద్రీనీవా కాలువలో ప్రమాదవశాత్తు పడి యువతి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళితే చిలమత్తూరు మండలం బ్రహ్మేశ్వరంపల్లి గ్రామానికి చెందిన సుప్రియ 20 బట్టలు ఉతికేందుకు మధ్యాహ్నం సమయంలో హంద్రీనీవా కాల వద్దకు పోయిందని గ్రామస్తులు తెలిపారు, సుప్రియ కాలుజారి కాలువలో పడి నీటి పై తేలుతూ ఉండడాన్ని గమనించిన మాముడమాకులపల్లి గ్రామానికి చెందిన దాదు అనే వ్యక్తి లేపాక్షి పోలీసులకు సమాచారం అందించారు, లేపాక్షి పోలీసులు అక్కడికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకటరాముడు పేర్కొన్నారు.

# మండలం జమ్మలబండ గ్రామం లో కృష్ణా జలాలరాక



**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామ సమీపానికి కృష్ణా నదీ జలాలు చేరాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. పంటలకు నీటి లభ్యత పెరగనున్నదన్న ఆశతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.ఈ ప్రాజెక్టు విజయవంతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజి ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి చేసిన కృషి ప్రస్తావనీయంగా నిలిచింది. వారి సంకల్పంతోనే ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు చేరడం సాధ్యమైంది.గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి, బుదిపల్లి టిడిపి నాయకులు జయరామప్ప, మంజునాథ్, బిజెపి నాయకుడు జయరాం మాట్లాడుతూ,ఇది మా గ్రామ చరిత్రలో ఒక మైలురాయి. ఇన్నాళ్లుగా ఎదురుచూస్తున్న నీటి కల నెరవేరింది. కృషి చేసిన ప్రతి ఒక్కరికీ గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని పేర్కొన్నారు.జలాల రాక సందర్భంగా గ్రామంలో పూలతో, హారతులతో స్వాగతం పలికారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. రైతులు కృష్ణ జలలు రాక తమ పంటల భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

## - ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర, మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గం ముద్దుబిడ్డ, అందుల భారత క్రికెట్ కెప్టెన్ దీపిక సోమవారం నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం, భారీ బహిరంగ ర్యాలీ అనంతరం భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో శనివారం అధికారులు, ప్రభుత్వ ప్రవేట్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, క్రీడా విభాగం అసోసియేషన్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత అందుల క్రికెట్ కెప్టెన్ దీపిక మడకశిరకు విచ్చేస్తున్న సందర్భంగా ఆమెకు ఘన స్వాగతం పలికి, పట్టణంలో నిర్వహించే భారీ బహిరంగ ర్యాలీ మరియు సన్మాన సభ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , ఆర్ డి టి సంస్థ వారు అదేవిధంగా ఇతర ప్రముఖులు హాజరు కావడం జరుగుతుందన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, పోలీస్ అధికారులు, కన్వీనర్లు, కౌన్సిలర్లు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో
# రూ.16 లక్షల మోసం!!

**ఫేక్ ఆర్డర్ కాపీలకు నమ్మిన ఆరుగురు విద్యార్థులు బలి!!**
**బాధితుల పిర్యాదుతో రంగంలోకి పోలీసులు**
**కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక!!**




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం నగరంలో ఉద్యోగాల కోసం ఆశతో ఉన్న ఆరుగురు విద్యార్థులు ఒక వ్యక్తి మోసానికి బలి అయిన ఘటన కలకలం రేపుతోంది. సాఫ్ట్వేర్ విభాగాల్లో బ్యాక్‌డోర్ ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తాం. అంటూ నమ్మబలికిన ఓ వ్యక్తికి విద్యార్థులు మొత్తం 16 లక్షల రూపాయలు చెల్లించారు. నమ్మకానికి నిలువ లేదు అనుకునేలా, అసత్యపు ఫేక్ ఆర్డర్ కాపీతో వారిని మరింతగా మోసం చేశాడు.గత సంవత్సరం రోజులుగా అతడి వెంట తిరుగుతూ డబ్బులు తిరిగి ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన విద్యార్థులకు, డబ్బులు ఇవ్వకపోగా పైగా మీకు దిక్కున్న చోట చెప్పుకోండి. అంటూ బెదిరింపులకు దిగాడు. తనకు ఒక ప్రముఖ నాయకుడితో సంబంధాలు ఉన్నాయని, తాను కూడా వేరే వాళ్లకు డబ్బులు ఇచ్చానని నటిస్తూ బాధితులను తప్పుదారి పట్టించాడు.విద్యార్థులు ఫోన్‌పే ద్వారా చెల్లించిన లావాదేవీల రశీదులు, మెసేజ్‌లు, ఆడియో రికార్డులు వంటి సాక్షాలతో అతడి చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా స్పందించని వ్యక్తి చివరికి బెదిరింపులకే దిగజారాడు.

తీవ్ర ఆవేదనతో బాధితులు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ , ఆశ్రయించి తమ పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ, బాధితులను సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్‌కు పంపించి, తక్షణమే చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆదేశించారు.బాధితులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి, ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, తమ 16 లక్షల రూపాయలు తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.పోలీసులు మాట్లాడుతూ బ్యాక్‌డోర్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. దర్యాప్తు చేసి కఠిన చర్యలు తప్పవు.అని స్పష్టం చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## అంబేడ్కర్ ఆశయ సాధనే
# కూటమి ధ్యేయం

**- అంబేడ్కర్ వర్ధంతిలో ఎమ్మెల్యే కాలవ**



రాయదుర్గం, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ రూపకర్త డా. బీఆర్ అంబేడ్కర్ సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు రూపమాపడానికి ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయ సాధన దిశగా అడుగులు వేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ నిర్మాత సేవలను కొనియాడారు. అంబేడ్కర్ జీవితం, బోధనలు, ఆయన నేతృత్వంలో ఇచ్చిన రాజ్యాంగం గురించి స్మరించుకోవడం మనందరి ధర్మమని తెలిపారు. అలాగే అంబేడ్కర్ ఆశయాల మేరకు నేటి యువత అడుగులు వేయాలని పిలుపున్చిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సమాజంలో ఆర్థిక , సామాజిక అసమానతలు తగ్గించేందుకై బలహీనవర్గాలైన దళితులు, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి కృష్ణమూర్తి( బండి చిన్న), మండల కన్వీనర్ కురుబ హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, పొరాళు పురుషోత్తం, చిన్ని కృష్ణ, గ్యాస్ కృష్ణ, మల్లి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్‌కు జిల్లా
# ఘన స్వాగతం!!

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి,**
**జిల్లా ఎస్పీ జగదీష్ సాదర స్వాగతం!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ని జిల్లా పోలీసులు సత్కరించారు. రాష్ట్ర అత్యున్నత అధికారిని స్వాగతించేందుకు జిల్లా ఎస్పీ జగదీష్ ,స్వయంగా హాజరై పూల మొక్కను అందించి ఘన స్వాగతం పలికారు.జిల్లా అభివృద్ధి కార్యక్ర మాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నవరత్నాలపై పురోగతి, పలు శాఖల కార్యకలాపాలపై సమీక్ష చేపట్టడానికి ప్రధాన కార్యదర్శి అనంతపురం పర్యటన చేపట్టినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, వివిధ విభాగాల అధికారి లు భారీగా హాజరయ్యారు.శాంతి భద్రతలపై, నేర నిరోధక చర్యలపై, పౌర సేవల మెరుగుపరచడంపై కూడా చిన్న సమావేశం జరిగినట్టు సమాచారం. అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించేందుకు జిల్లా లోని పర్యటన కొనసాగించారు.

# హోంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి..

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - పోలీసులతో సమానంగా హోంగార్డులు సేవలు అందిస్తుండటం అభినందనీయమని ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా ఇదే విధంగా విధులు నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు.63వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఎస్పీ సాయుధ హోంగార్డుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూపోలీసులతో సమానంగా హోంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో 305 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వహించాలని సూచించారు. కవాతు ప్రదర్శన నిర్వహించిన హోంగార్డ్స్ తో పాటు ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన ఏఆర్ ఆర్మ్డ్ రిజర్వ్డ్ ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐ లు మహేష్, వలి, ఆర్ఎస్ఐలు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. అనంతరం హోంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన హోంగార్డు సిబ్బంది విజేతలకు, మరియు విధులలో చక్కగా ప్రతిభ చూపిన హోంగార్డ్స్ తో పాటు పరేడ్ కమాండర్ కు జిల్లా ఎస్పీ బహుమతులతో పాటు ఐడి కార్డులను అందజేశారు.

## అక్రమంగా ఎరువులు
# విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**అగ్రో ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరించిన...**

**స్పెషల్ స్క్వాడ్ ఉరవకొండ ఏ డి ఏ సత్యనారాయణ.**

గుమ్మగట్ట మేజర్ న్యూస్: రైతే దేశానికి వెన్నెముక , వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం వ్యవసాయమే,,వ్యవసాయం వి రంగాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు బాధ్యత వహించడంతోపాటు రైతులకు నాణ్యమైన ఎరువులను విత్తనాలను పంపిణీ చేయాల్సి ఉంది. సంబంధిత కంపెనీ అనుమతులు పత్రం తీసుకొని విక్రయాలు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. అక్రమంగా ఎరువులు విక్రయిస్తే తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఉరవకొండ ఏ డి ఏ సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం మండలంలోని కలుగోడు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి నిర్మల్ కుమార్ సమక్షంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలోనే పలు కీర్తన ఆగ్రో ఏజెన్సీస్ దుకాణంలో నిబంధనలకు వ్యతిరేకంగా విత్తనాలు ఎరువులను ఉన్నట్లు గుర్తించారు. ఏజెన్సీ పై తగు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు లింకు లేకుండా యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు. మండలంలో రైతులకు సరఫరా చేసే విత్తన, ఎరువులు నాణ్యతను వ్యవసాయ అధికారులు ఏప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.

రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకే పంటలు సాగు చేయాలని వివరించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిల్వవించిన బస్తాలు 10బి26బి26 ఐదు లక్షల ఎనిమిది వేల రూపాయలు విలువచేసే 295 బస్తాలు నిలిపివేసినట్లు వెల్లడించారు



## "తెలుగు రాష్ట్రాల మీదుగా
## తిరుపతి-షిరిడీ మధ్య కొత్త రైలు"

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం రైల్వేశాఖ తిరుపతి -సాయినగర్ షిరిడీ-తిరుపతి మధ్య కొత్త రైలుసర్వీసులను ప్రారంభిస్తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి సాయినగర్ షిరిడీ వెళ్ళే నంబర్ 17425 వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 14 ఆదివారం తెల్లవారుజామున 04:00 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి సాయి నగర్ షిరిడీకి సోమవారం ఉదయం 10:45 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సాయినగర్ షిరిడీ నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 17426 వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 15న సోమవారం సాయంత్రం 07:35 గంటలకు సాయి నగర్ షిరిడీ నుంచి బయలుదేరి, బుధవారం తెల్లవారుజామున 01:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు తెలుగు రాష్ట్రాల్లో రేణిగుంట, గూడూరు,నెల్లూరు,ఒంగోలు, చీరాల,తెనాలి ,సత్తెనపల్లి,పిడుగురాళ్ల,నడికూడి,మిర్యాలగూడ,నల్గొండ,సికింద్రాబాద్, లింగంపల్లి,వికారాబాద్ స్టేషన్లతోపాటు హైదరాబాద్ కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి

కనేకల్లు, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పాక్షిక ధ్వంసం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథరెడ్డి అన్నారు. కణేకల్ పట్టణం నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసీపీ కుటుంబ సభ్యులు వైస్సార్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు రోడ్డు పై వైసీపీ బైటాయించి నిరసనకు దిగారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ కాంగ్రెస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న రాయదుర్గంలో ఇలాంటి విగ్రహ ధ్వంసాలు చేస్తూ మా నాయకులను కార్యకర్తలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తే ఊరుకోనే ప్రసక్తే లేదని అన్నారు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు అని,ఇలాగే కొనసాగితే వడ్డీతో సహా తిరిగి ఇస్తామని, ఇలా విగ్రహాలు ధ్వంసం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ



సభ్యులు భయపడతారు అనుకున్నారేమో, భయపడే ప్రసక్తే లేదు. వంద రేట్లు రెట్టింపు ఉత్సహంతో పని చేస్తూ రాబోయే ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ది చెబుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గౌను ఉపేందర్ రెడ్డి, ఉషారాణి, కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, బద్రీనాథ్, హళ్లి నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి వేమన్న, జడ్పిటిసి పద్మావతి వేమన్న, పన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన నగర కమీషనర్ బాలస్వామి



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్** నగర కమీషనర్ బాలస్వామి రోజువారి పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా జిల్లా కోర్టు రోడ్డులో జరుగుతున్న రోడ్ల పరిశుభ్రత, చెత్త సేకరణ పనులను పరిశీలించారు. అనంతరం అక్కడ విధి నిర్వహణలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు, కొత్తగా బాధ్యతలు చేపట్టిన 2 వ సర్కిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి తమ పరిధిలోని అన్ని వీధులలో డోర్ టు డోర్ చెత్త సేకరణ, చెత్త కుప్పలు తొలగింపు, కాలువ పూడిక పనులు ప్రతిరోజు నిర్వహించాలని ఆదేశించారు. తదుపరి నగరంలోని ప్రధాన రహదారులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల గురించి ఎంహెచ్ఓ ఇంచార్జ్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పావని ని శానిటేషన్ ఇన్స్పెక్టర్ లతో వైర్లెస్ సెట్ల ద్వారా తెలుసుకున్నారు. తదుపరి కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, పాతూరు మార్కెట్ రోడ్డులలో జరుగుతున్న కంపాక్టర్ ద్వారా చెత్త సేకరణ పనులను పరిశీలించారు. అనంతరం గుత్తి రోడ్ అన్నా క్యాంటీన్ ను సందర్శించి అల్పాహారం నాణ్యత, పరిసరాల పరిశుభ్రత లను పరిశీలించడం జరిగినది అదేవిధంగా అల్పాహారం చేయడానికి వచ్చిన ప్రజల నుండి అల్పాహార రుచి, నాణ్యత వగైరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న, కొత్తగా బాధ్యతలు చేపట్టిన 4 వ సర్కిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ కు పారిశుద్ధ్య సేవలు మెరుగుపరచడానికి పారిశుద్ధ కార్మికులు, శానిటేషన్ సెక్రటరీలతో కలిసి కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం అంబేద్కర్ ఫ్లైఓవర్, మారుతీ నగర్ సర్వీస్ రోడ్ లో కాలువ పూడికలు తీస్తున్నటువంటి పనులను పరిశీలించారు. అక్కడ విధి నిర్వహణలో ఉన్న 52వ శానిటేషన్ సెక్రటరీ,మేస్త్రి పారిశుద్ధ్య కార్మికులకు ఇదేవిధంగా క్రమం తప్పకుండా తమ పరిధిలోని అన్ని కాలువలలో కూడా పూడికలను తీసివేయాలని ఆదేశించారు.

## కాచికుంటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 06:** మండల పరిధిలోని కాచి కుంట గ్రామం నందు ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన మహాపరినిర్వాణ దివస్ ను కొవ్వొత్తులు వెలిగించి డాక్టర్ బాబాసాహెబ్ జోహార్లు పలుకుతూ ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఇది భారత రాజ్యాంగ రూపశిల్పి, సంఘ సంస్కర్త, మరియు సామాజిక న్యాయ పోరాట యోధుడి సేవలను స్మరించుకోవడానికి అంకితం చేయబడిన రోజు, ఆయనను స్మరించుకుంటూ సమానత్వం మరియు గౌరవంతో కూడిన సమాజం కోసం ఆయన ఆశయాలను గుర్తు చేసుకున్నారు. డిసెంబర్ 6, 1956న అంబేద్కర్ మహాప్రస్థానం చెందారు కాబట్టి ఆయన వర్ధంతిని డిసెంబర్ 6న జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ రోజును"మహాపరినిర్వాణ దివస్" అని కూడా అంటారని, బౌద్ధమతంలో 'మహాపరినిర్వాణం' అంటే మరణానంతర విముక్తి అని అర్థం. ప్రాముఖ్యత అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగం అందించడంలో, కుల నిర్మూలనకు, సమానత్వానికి, దళితుల హక్కుల కోసం పోరాటంలో కీలక పాత్ర పోషించారు. ఆయన జీవితం, త్యాగాలను గుర్తుచేసుకోవడానికి ఈ రోజును పాటిస్తారు. సంస్మరణ ఈ రోజున ఆయన జీవితం, పోరాటాలు, రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపైనే ఉందని సూచించారు. ఆయన ఆశయాలను అనుసరించాలని, సంక్షిప్తంగా, అంబేద్కర్ వర్ధంతి అనేది భారత రాజ్యాంగ పితామహుడు మరియు సామాజిక మార్పుల కోసం పోరాడిన మహనీయుడికి నివాళు లర్పించే ఒక ముఖ్యమైన రోజు అంటూ ఆయనకు కొవ్వొత్తులు వెలిగించి అన్న నివాళులర్పించారు.

# ఘనంగా 69వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 06:** మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనంలో దళిత నాయకులు ఘనంగా 69వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ హమారహై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ లేకుండా ఉంటే మన పరిస్థితి మరింత ఘోరంగా ఉండేదని తెలియజేశారు. కులమతకు రహితంగా భారతదేశానికి వన్నెతెచ్చినటువంటి ఏ ఒక్క దేశ నాయకుడు ఉన్నాడు అంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొని ఆడారు. ఎందుకంటే బడుగు బలహీన వర్గాలకు ఆశ జ్యోతి నిరుపేదలు ఈరోజు ఓటు హక్కు సద్వినియోగం చేసుకుంటారు అంటే అది అంబేద్కర్ దయవలనని గుర్తు చేశారు. ఈరోజు విద్యా వైద్య అందుతుంది అన్నా అంతేకాకుండా రాజకీయాల్లో కాని ప్రభుత్వ ఉద్యోగంలో కానీ దళితులకు న్యాయం జరుగుతుందన్న కూడా అంబేద్కర్ కృషి మరపురానిదని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని రచించి నిరుపేదలకు దేవుడయ్యారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కరిష్ట్ ఉదుగురు శివన్న, దళిత నాయకులు జెకె నరసింహమూర్తి, ఆటో తిప్పన్న, జై కుమార్, మాజీ సర్పంచ్ శకునప్ప, నారాయణప్ప, రామచంద్రప్ప, చెన్నప్ప, ఉప్పర్లపల్లి శివన్న, ఉప్పరల్లి సిద్దేశ్, సురేష్, రాజేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 52 మంది విద్యార్థులకు యుటిఎఫ్ పదవ తరగతి మోడల్ పేపర్స్ వితరణ

- పాఠశాల ఉపాధ్యాయులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక శాంతినగర్ , హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 52 మంది విద్యార్థులకు స్థానిక పాఠశాల టీచర్స్ విజయ్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, బాబ్జాన్, మల్లికార్జున రెడ్డి, ఆర్థిక సహకారంతో పదవ తరగతి మోడల్ పేపర్ల లో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఉమాపతి మాట్లాడుతూ యూటిఎఫ్ 10వ తరగతి విద్యార్థుల కోసం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తయారు చేసిన మోడల్ పేపర్స్ ను ప్రచురించడం అభినందించదగ్గ విషయమని, విద్యార్థులు ఈ మోడెల్ పేపర్స్ ను 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో క్రమం తప్ప కుండా చదివించి మంచి మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా వెనుకబడ్డ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, శాంతినగర్ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్క్రబ్ టైపస్ వ్యాధి పై ప్రజలకు అవగాహన..

### మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్



**ధర్మవరం రూరల్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్** మండల పరిధిలోనిదర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% నకు వచ్చిన పేషంట్లకి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్ కుమార్ అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూఈ వ్యాధి రికెట్ సియా అనే బ్యాక్టీరియా ద్వారా వచ్చునని ఈ బ్యాక్టీరియా మైట్స్ అనగా పిడుదులు, చిడుములు వంటి వాటిలోఉండునని తెలియజేశారు. రికెట్సియా బ్యాక్టీరియా ఉన్న మైట్స్ మనిషిని కుట్టినప్పుడు కుట్టిన పది రోజుల్లో ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధి మనిషి నుంచి మనిషికి వ్యాపించదని తెలియజేశారు. ఈ వ్యాధి వచ్చినప్పుడు తీవ్రమైన తలనొప్పి ,జ్వరము, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, శరీరంపై దద్దుర్లు, మైట్స్ కుట్టిన చోట నొక్కబడినట్లు ఎర్రటి పుండు ఏర్పడి నల్లటి పెచ్చుల తో కూడి ఉండును అని తెలిపారు. ఈ వ్యాధిని రక్తపరీక్ష చేయడం ద్వారా గుర్తించ వచ్చునని తెలియజేశారు. ఈ వ్యాధికి సంబంధించి అన్ని గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స ఉచితంగా లభించు నని తెలియజేశారు. అలాగే ఎలుకలు , చుంచు ఎలుకలు సంచరించే ప్రాంతములను మూసివేయాలని, అలాగే పొలాల్లో గడ్డి కోయు వారు చేతులకు, కాళ్ళకి రబ్బర్ చెప్పులు, గ్లౌజెస్ ధరించడం ద్వారా మైట్స్ కాటు నుంచి రక్షణ పొందవచ్చునని తెలిపారు. తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , రోగులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పద్మశ్రీ మాదిగ మందకృష్ణ అడుగు జాడల్లో ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ సూచనలతో జిల్లా అధ్యక్షులు సహకారంతో పెద్దవడుగూరు మండలం లో భారత రాజ్యాంగ నిర్మాత భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలుగుర్తు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు సుంకన్న, ఆది, ఆంధ్ర నగేష్,బి. వీరన్న, బి. రామచంద్రప్ప,లాలేప్ప బి.శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ దేవరాజ్,మాతాకు ఆదినారాయణ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భూపతి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గూడూరు రంగస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహా మంగళహారతి డ్రమ్స్ వితరణ



**పరిగి మేజర్ న్యూస్ ;** హిందూపురం పట్టణ పరిధిలోని సింగిరెడ్డిపల్లిలోని శ్రీ శనిమహాత్మ దేవస్థానం పూజారి మహా మంగలహారతి డ్రమ్స్ కావాలని పరిగి మండలం నేతులపల్లి లోకేష్ ని కలిసి వివరించారు. వెంటనే గ్రామస్థుల కోరిక మేరకు శనివారం మంగళహారతి డ్రమ్స్ విలువ వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**మడకశిర, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య, మనూర్ గోవిందప్ప, మేళావోయి శివ, పూజారి నరసన్న, అశోక్, పవన్, ఆనంద్,శివ రాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తాం

## జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అట్టడుగు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ దివంగత బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన స్ఫూర్తిగా ముందుకు సాగుదాం అని జై భీమ్ యువజన సంఘం గౌరవ దక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, అధ్యక్షులు లేపాక్షి, కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు సోమశేఖర్ తెలిపారు. శనివారం పట్టణములోని జోగప్ప కట్ట వీధి మూడవ వార్డులో భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుని 69వ వర్ధంతి వేడుకలను జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులు తమన్న, లేపాక్షి మాట్లాడుతూ యావత్ భారత దేశంలో అణగారిన వర్గాల నుంచి ఉద్భవించిన ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, తన కుటుంబాన్ని సైతం వదిలి ప్రజల కోసం నిరంతరం శ్రమించి ప్రపంచ మేధావిగా కీర్తిని పొందినట్లు కొనియాడారు. స్వతంత్ర భారత వనికి భారత రాజ్యాంగాన్ని అందించి సర్వ మానవాళి అభివృద్ధికి దివంగత అంబేద్కర్ మార్గదర్శకుడైనట్లు కీర్తించారు. ఆ మహనీయుని స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నట్లు గుర్తు చేశారు. భారతరత్న అంబేద్కర్ మన నుంచి 1956 డిసెంబర్ 6న స్వర్గస్తులైనారని, ఆయన ఆత్మకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మోహన్, కృష్ణ, సూర్యనారాయణ, బాలు, అజిత్, సురేష్, సాయికుమార్, మహేష్, సుధాకర్, ఆదినారాయణ, గోవింద్, హరి తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన భారత రాజ్యాంగ నిర్మాత డా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై వారి బాగు కోసం ఎంతో ఎనలేని కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఒక పేదవాడి రాతను మార్చాలి అంటే అది కేవలం ఒక విద్యతోనే సాధ్యమని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడనీ స్మరించుకుంటూ మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ దళిత నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహనీయుడు డా బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

## డిసిసి అధ్యక్షుడు ఎంఎచ్ ఇనాయతుల్లా

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహోన్నత మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల నిర్మూలనకై, అట్టడుగు వర్గాల అభ్యున్నతికై జీవితాన్ని ధారపోసిన డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుందాం అని డిసిసి అధ్యక్షులు ఏం.ఎచ్ ఇనాయతుల్లా అన్నారు. హిందూపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి డిసిసి అధ్యక్షులు ఏం.ఎచ్ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ని ఆయన చూపిన మార్గంలో పయనిద్దాం అని అన్నారు. అనంతరం అణగారిన వర్గాల ఆశాదీపం, భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహనీయునికి జోహార్లు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం కోఆర్డినేటర్ ఎంఈ కిఫాయతుల్లా తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతినీ పురస్కరించుకొని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ శనివారం జిల్లా కేంద్రంలో తన క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** భారత రత్న బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బీఎస్పీ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు మాట్లాడుతూ ఆ మహనీయుడు చూపించిన మార్గం లో మన బ్రతుకుల్ని కుల రక్కసి కోరల్లోంచి బయట పడేయడానికి మరోసారి నిబద్ధులమౌదామనీ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్రకార్యదర్శి శ్రీరాములు, బిఎస్పీ నాయకులు చౌళూరు రామాంజి, పెన్నయ్య, ఎస్ఆర్ పల్లి శ్రీనివాసులు, శిరివరం మూర్తి, చిరంజీవి, కొట్నూరు గంగప్ప, స్టూడియో గంగాధర్, నారాయణ స్వామి, వెంకటేష్, గంగాధరప్ప, పెద్దన్న, పల్లా నరసింహులు, రాజప్ప, రూపేష్, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రాందాసును పరామర్శించిన మాజీ ఎంపీ



**కళ్యాణదుర్గం రూరల్, మెజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యానికి గురైన యాటకలు మాజీ సర్పంచ్ రామదాసును మాజీ తలారి రంగయ్య పరామర్శించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య యాటకల గ్రామానికి వెళ్లి రామదాసు పరమర్శించి, చికిత్స వివరాలు వైద్యులు ఇచ్చిన సలహాలను, మాజీ సర్పంచ్ రామదాసును అడిగి తెలుసుకున్నారు. త్వరలో రామదాసు కోలుకోవాలని మాజీ ఎంపీ ఆకాంక్షించారు.

# ప్రజా వేదికలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం - చౌలం మల్లికార్జున

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి ప్రజా వేదికలో టిడిపి నాయకులు, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌలం మల్లికార్జున, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ లక్ష్మీదేవి, పట్టణ కన్వీనర్ శర్మస్ వలి, రూరల్ కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, జనసేన అధ్యక్షులు బాల్యం రాజేష్, మల్లిపల్లి నారాయణ మాట్లాడుతూ బలగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్య హక్కులను విశ్వవ్యాప్తం చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. 69వ వర్ధంతిని ప్రజా వేదికలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలకు నాయకులు పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలను, స్ఫూర్తిని రాబోయే తరాలకు, అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని వారు పేర్కొన్నారు అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి కూటమి నాయకులు అర్పించారు.



# డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జడ్పిటిసి గుద్దెళ్ల నాగరాజు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా బూతు విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, ఆర్టిఐ విభాగం అధ్యక్షుడు కిరణ్ జడ్పిటిసి గుద్దేళ్ల నాగరాజు, మండల కోఆప్షన్ మెంబర్ ఫయాజ్, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, వెంకటంపల్లి గంగాధర, ఈడిగ మారుతి, గోపి, మాజీ డీలర్ శివ ప్రసాద్, మల్లికార్జున, రామస్వామి, రాజు, కార్పెంటర్ గంగాధర, విల్సన్, ఈడిగ హరి, అచ్చంపల్లి సురేష్, ఓంటా రెడ్డిపల్లి వెంకటేశులు, టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ ఇందాద్, ఆకుల రమేష్, నవ, వెట్టి జయన్న, జల్లిపల్లి గంగాధర, కంబదూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హనకనహాల్లో కనకదాసు జయంతికి తరలిరండి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** నేడు ఆదివారం హానకనహాలు గ్రామంలో శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు హనకనహాల్ కురువ సంఘం సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ కురుబ సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా కేవలం కురుబ సంఘం వారు గ్రామంలో ప్రతి కురుబ ఇళ్లకు వెళ్లి చందాలు పోగుచేసుకుని 116 కళాశాలతో శ్రీ కనకదాసు జయంతి మహోత్సవము భారీగా జరుపుటకు సన్నాహాలు ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లా కురబ సంఘం ముఖ్య అతిథులుగా విష్ చేస్తున్నట్టు తెలిపారు. కావున ఈ కార్యక్రమునకు పార్టీలకు అతీతంగా కురుబ సంఘం వారు చేస్తున్న కనకదాస్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. మండలంలోని కురుబ కులస్తులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని కురువ కులస్తులకు ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాసుని దర్శించుకుని విజయవంతము చేయాలని పిలుపునిచ్చారు.

# అరటి రైతు చిల్లా నాగలింగం ఆత్మహత్య బాధాకరం

## రైతు ఆత్మహత్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యత వహించాలి

### మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు చిల్లా నాగలింగం అరటి పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల భారం తో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, అరటి రైతు ఆత్మహత్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యత వహించాలని వైకాపా ఉరవకొండ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరటి రైతులు సంపన్న మైన రైతుగా భావిస్తామని అలాంటి రైతు తాను పండించిన అరటి దిగుబడులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకోవడం రైతుల దయనీయ పరిస్థితికి అద్దం పడుతోందని గుర్తు చేశారు. ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్ స్వయంగా పులివెందుల పొలాల్లోకి వెళ్లి అరటి రైతు దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. జగన్ హయాంలో టన్ను అరటి రూ 24 వేలకు విక్రయాలు జరిగిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం అరటి ధర రూ 2 వేలకు పడిపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నట్లు వాపోయారు. గతంలో వైఎస్ జగన్ అరటి రైతులను ఆదుకోవడానికి ఎంతో కృషి చేశారని, ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా బాంబే తో పాటు ఇతర ప్రాంతాలకు లక్షల క్వింటాల అరటి దిగుబడులను పంపి రైతుకు అండగా నిలచారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ఇన్సూరెన్స్ వ్యవస్థను సమర్ధవంతంగా నిర్వహించారని, ప్రీమియం ప్రభుత్వమే చెల్లించడంతో అరటి, చీని, దానిమ్మ తదితర ఉద్యాన రైతులు ఎంతో లబ్ధి పొందినట్లు తెలిపారు. వైయస్ జగన్ ఎంతో బాధ్యతగా రూ.280కోట్లతో రైతుల పంటల దిగుబడులను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతన్నా మీకోసం అంటూ రైతు సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. రైతన్నా మీకోసం పూర్తిగా వైఫల్యం చెందిందని, ఏ గ్రామంలో కూడా రైతులు వచ్చిన పాపాన పోలేదని తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పంటను అత్యధికంగా సాగు చేసిన రైతులు పంటకు గిట్టుబాటు ధర లేక ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ పథకాలు సక్రమంగా అందడం లేదని, హైటెక్ మాటలతో చంద్రబాబు రైతులను తప్పుదో పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయలేకపోయారని, బ్లాక్ మార్కెట్ కు తరలించి అధిక ధరలకు పార్టీ నాయకులు అమ్ముకున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు అమరావతి జపం, కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చడం తప్ప రైతుల సమస్యలు పట్టడం లేదన్నారు. గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలు నిర్వీర్యమయ్యాయని, వాటి నుంచి రైతులకు ఎలాంటి ప్రయోజనం అందడం లేదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపడితే ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపినట్లు గుర్తు చేశారు. జగన్ నేతృత్వంలో కోటి సంతకాల ప్రజా మద్దతును గవర్నర్ దృష్టికి డిసెంబర్ 16వ తేదీన తీసుకుపోతున్నట్లు మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ స్వామి రెడ్డి, పట్టణ కన్వీనర్ ఈడిగ ప్రసాద్, ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పార్టీ నాయకులు బసవరాజ్, మూలగిరిపల్లి ఓబన్న, కౌడిక గోవిందు, బోయ సుశీలమ్మ, సర్పంచులు సిద్ధప్ప, శ్రీరాములు, ఎంపీటీసీ ఓబయ్య, కోమర్తి ఎర్రి స్వామి, సుంకే నాయక్, మోపిడి ప్రసాద్, వడ్డే ఆంజనేయులు, భీమా, జోగి వెంకటేశులు, మల్లి, జిలాన్, బొంబాయి సేటు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించుకొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊరల కుమార్, మాజీ జెడ్పిటిసి కవిత గురు ప్రసాద్, మాజీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నగేష్ యాదవ్, స్టోర్ డీలర్ వన్నప్ప, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సోమనాథ్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షాజహాన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చటాకుల రాము, తెలుగు యువత నాయకులు చెట్లు మారుతి, స్కూల్ కమిటీ చైర్మన్ మాలతిప్పేస్వామి, ముచ్చర్లపల్లి హరీష్, కులాయి, బొమ్మలాట రాజు, వెట్టి, తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి



**కంబదూర్, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద, రాజ్యంగ రూపశిల్పి అయిన అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని , దళిత, గిరిజనులతో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామమోహన్ చౌదరి కలసి పూలమాల వేసి ఘన నివాళులను అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో కెల్ల అతి పెద్ద రాజ్యాంగం లిఖించి, రాజ్యాంగం మేరకు ప్రజాస్వామ్య దేశాల్లో పాలన కొనసాగిస్తున్నామంటే అది అంబేద్కర్ రాజ్యాంగ బిక్ష అని అన్నారు. మన దేశ రాజ్యాంగాన్ని ఇతర దేశాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు. ఆ మహానుభావుడి ఆశయాల సాధన దిశగా టీడీపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, దళిత, గిరిజన, అణగారిన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ముందుకు తీసుకెళ్లాలన్న కృత నిశ్చయం తో సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని వ్యాఖ్యానించారు. మాజీ సర్పంచ్ శ్రీరాములు, లింగా సురేంద్ర, మాజీ వైస్ సర్పంచ్ షఫీ, ఓబగానిపల్లి సుబ్బరాయుడు, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రఫీ, ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు, డిష్ సీన నరశింహ మూర్తి తదితరులు పాల్గొని నివాళులను అర్పించారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎరుకుల సంఘం మండల అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎరుకుల సంఘం మండల అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అంబేద్కర్ ఎన్నో సేవలు ఎన్నో చట్టాలు రూపొందించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ యుగంధర్, మీసాల రామాంజి, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యాటకల్లు మాజీ సర్పంచ్ రామదాసును పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** యాటకల్లు మాజీ సర్పంచ్ రామదాసు ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. రామదాసు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన సలహాలు, చికిత్స వివరాలపై ఆరా తీశారు. రామదాసు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రామదాసు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి



**పరిగి మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నవభారత రాజ్యాంగ నిర్మాత సంఘసంస్కర్త, న్యాయవాది, ఆర్థికవేత మరియు రాజకీయవేత అంటరానితనం, కుల వివక్షత నిర్మూలనకు పోరాడన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. బహుజన చైతన్య వేదిక మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో పి నర్సాపురం నరేష్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వా వర్ధంతి పరిగి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధనాపురం సైలెంట్ నవీన మహేష్ ఎస్సీ ఎస్టీ మనిటరీ కమిటీ సభ్యులు రామాంజినేయులు ఎం డి రఫిక్ ఏపీ టీటీడీ డిపో అధ్యక్షులు పాల్గొనడం జరిగింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్ వర్ధంతి సందర్భంగా మహనీయులు చిన్నతనములోనే అంటరానితనం కుల నిర్మాణాలకు పోరాడారు దళితుల కోసం మహమ్మద్ చెన్నారు చెరువు ఉద్యమ ద్వారా అనేక గ్రామాలకు దళిత సోదరులకు మంచినీటి సౌకర్యం కల్పించారు ఆయన జననం 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ మూలో జన్మించినారు ఆయన చిన్నతనము నుండి అనేక అవమానాలు భరించి ఆయన పైన కుల వివక్షత చూపిన కూడా ఆయన లెక్కచేయకుండా ఆయన మేధాశక్తి చదువు ద్వారా స్వయం కృషితో ఉన్నత విద్యను అభ్యసించారు అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయం లండన్ కూల్ ఆఫ్ ఎకానమిక్ వంటిలో చదువుకున్నారు తర్వాత స్వతంత్ర భారత కేంద్ర మంత్రిగా పనిచేసే భారతరత్న అవార్డును అందుకున్నారు ఆయన తన జీవితాన్ని త్యాగం చేసి భారత దేశ ప్రజల కోసం నవభారత రాజ్యాంగ రచించిన వన్యప్రాణాల సైతం రక్షణ కల్పించారు అంతటి మహనీయులను మర్చిపోకుండానే డిసెంబర్ 6 19 56 లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మరణించారు ఆయన మరణించిన ఈరోజు మహాపరి దివ్యవక్ష భారత ప్రజలందరూ జరుపుకుంటున్నారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివ శంకరప్ప ఎక్స్ ఎంపీపీ కే గోవిందప్ప బద్రి రాష్ట్ర బిజెపి నాయకుడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మద్దిలేటి జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ ఎర్రగుంట కుమార్ పెనుగొండ నియోజవర్గ అధ్యక్షులు పైడేటి రాందాస్ బహుజన చైతన్య వేదిక మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో పి నర్సాపురం నరేష్ గారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వా వర్ధంతి పరిగి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం మరియు బహుజన చైతన్య వేదిక మండల టీం పాల్గొనడం జరిగింది గణేష్, కుమార్, మూర్తి, ఎం కిష్టప్ప, మైలారి, లక్ష్మీనారాయణ శాసనకోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎస్సీ, ఎస్టీ జేఏసీ దళిత మండల అధ్యక్షుడు కురాకులపల్లి గోపాల్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ జేఏసీ దళిత మండల అధ్యక్షుడు కూరాకులపల్లి గోపాలు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మనదేశంలో దళితులకు అంటరానితనం పోగొట్టి అనేక చట్టాలను రూపొందించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపల్లి ముత్యాలు, డీలర్ హనుమంత రాయుడు, ఒంటారెడ్డిపల్లి నరేంద్ర, నాగరాజు, ఎరుకుల మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమంపై ఎమ్మెల్యే జేసీ కి వినతి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సంక్షేమంపై ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కి తాడిపత్రి పాత్రికేయులు వినతి పత్రం సమర్పించారు. జేసీ నివాసంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లో జర్నలిస్టుల సంఘం నాయకులు జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే జేసీ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే జర్నలిస్టుల సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల నాయకులు వెంకటరామిరెడ్డి, కన్నా, పుల్లయ్య, మధు, రామాంజి, రమేష్, ప్రసాదు, ప్రకాష్, రాంమోహన్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రెజ్లింగ్ విజేత శ్రీ హర్షకు సన్మానం..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర రెజ్లింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన రెజ్లింగ్ శ్రీహర్షను ఏపీ స్టూడెంట్ జేఏసీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నార్పల మండలానికి చెందిన బాల శ్రీ హర్ష బంగారు పతకం సాధించడం జిల్లాకు గర్వకారణం అన్నారు. ఈనెల 11,12,13 వ తేదీలలో గుజరాత్ లో జరిగే అంతర్జాతీయ రెజ్లింగ్ పోటీలలో హర్ష ఎంపికయ్యారని జాతీయ స్థాయిలో కూడా రెజ్లింగ్ లో రాణించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి సుధాకర్, విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్, రాజేష్, విజయ్, వాల్మీకి ప్రసాద్,హాస్టల్ విజయ్,రామకృష్ణుడు పాల్గొన్నారు.

## పత్తి సరోజమ్మ వర్ధంతి.. పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన కుటుంబ సభ్యులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం నగరంలో వివిధ ప్రాంతాల్లో ఆరుబయట నిద్రిస్తున్న పేదలకు చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధిపై దృష్టి సారించిన పంచాయతీ కార్యదర్శి





**నార్పల మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పలు కాలనీవలందు విద్యుత్ వీధి దీపాలు వెలగలేదని కాలనీళవాసులు మేజర్ పంచాయితీ కార్యదర్శి ద్రుష్టి కి తీసుకొచ్చారు. సత్పరమే సమస్య పైన స్పందించి కాలనీ యందు విద్యుత్ దీపాలను వెలిగేలా పంచాయతీ కార్యదర్శి గట్టు శ్యామల చర్యలు చేపట్టరు. విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టగా పంచాయతీ కారదర్శి పై కాలనీ వాసులు హార్షం వెక్తం చేసినారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ గొప్ప సామాజిక సంస్కర్తలలో ఒకరైన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి సంవత్సరం లాగానే డిసెంబర్ 6న మహాపరినిర్వాన్ దివాస్ గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.



## జేఎన్టీయూలో ఎన్ఐఆర్ ఎఫ్ సదస్సు..

### జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఆర్య బట్టా ఆడిటోరియం లో శనివారం స్ట్రాటెజిక్ రోడ్డుమాప్.ఫర్.ఇంప్రూవింగ్ ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్స్ 2026 అనే ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు . కౌన్సిల్ వైస్ చైర్మన్ ఆచార్య విజయ భాస్కర్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. అనిల్ కుమార్ ఏపీ హెచ్ ఎస్ ఈ తరపున హాజరయ్యారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ఎన్ ఐ ఆర్ ఎఫ్ యొక్క ప్రాముఖ్యతను. వివరిస్తూ అధ్యాపకులు మరియు అన్ని అనుబంధ కళాశాలల ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ సంబంధించి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోయి మంచి ర్యాంకు కు దోహదపడలని ఆకాంక్షించించారు. అధ్యాపకులు చేయవలసిన క్రెడిట్స్ సంబంధించి మార్గ నిర్దేశం చేశారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆచార్య విజయ భాస్కర్ రావు మాట్లాడుతూ.. గవర్నమెంట్ అవలంబిస్తున్న విధానాలను వివరిస్తూ యూనివర్శిటీ, అనుబంధ కళాశాలలు మెరుగైన పనితీరు ను కనబరచి ర్యాంకింగ్ లో ముందు భాగానికి కావలసిన అన్ని అంశాలను విపులంగా వివరించారు. ఆన్.లైన్ ద్వారా పాల్గొన్న ఆచార్య రజనీష్ కుమార్.గారు ఐఐటీ చెన్నై వారు మాట్లాడుతూ. ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ కు సంబంధించి ర్యాంకు మెరుగుదలకు కావలసిన అనుభవాలను.అధ్యాపకులతో వివరించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఆంధ్రా ప్రదేశ్ గవర్నమెంట్ అవలంబిస్తున్న విధివిధానాలను వివరిస్తూ క్వాంటం తో భవిష్యత్ అనే బ్రో చర్ ను విడుదల చేశారు. యోగివేమన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య రాజా శేఖర్ బెల్లం కొండా వక్త గా విచ్చేసి మాట్లాడుతూ ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ కు సంబంధించి మెరుగైన ర్యాంకు కు కావలసిన తన విలువైన సూచనలు సలహాలు అధ్యాపకులతో పంచుకున్నారు. అనంతరం జేఎన్టీయూఏ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ . కృష్ణయ్యా మాట్లాడుతూ ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ కు సంబంధించి అన్ని క్రైటీరియాలను అవలంబించాల్సిన.. విధి విధానాలను వివరిస్తూ అధ్యాపకులకు మరియు అనుబంధ కళాశాలలకు యూనివర్శిటీ నుండి అన్ని విధాలుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అధ్యాపకులు అందరూ తమ.వంతు విధులను బాధ్యతతో నిర్వహించి యూనివర్శిటీ నీ మంచి ర్యాంకు వచ్చే విధంగా దోహద పడాలని.ఆకాంక్షించారు. ఈ ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ సదస్సు డైరెక్టర్ ఆచార్య పద్మ.సువర్ణ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లు గా ఆచార్య దిలీప్ కుమార్, ఆచార్య నారాయణ రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్యదేవన్న, యూనివర్శిటీ డైరెక్టర్లు కళాశాల ప్రిన్సిపాల్, వైస్ప్రి న్సిపాల్, హెచ్ ఓ డి లు, పిఆర్వో అనుబంధ కళాశాలల అధ్యాపకులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి...

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవవలసిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసంద ర్భంగా సభికులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి దేశానికి అంబెద్కర్ చేసిన సేవలను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ అధ్యక్షురాలు మమత గుప్తా, ఉపాధ్యక్షురాలు సునిత ప్రధాన కార్యదర్శి దీపిక, సహాయ పర్సల్ అధికారిణి కల్పన, వెల్ఫేర్ ఇన్స్ పెక్టర్ మీనా కుమారి, అధిక సంఖ్యలో మహిళా సంక్షేమ సంఘం ప్రతినిధులు, రైల్వే మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిలో పాల్గొన్న పట్టణ యువకులు..



**మడకశిర మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, 69వ వర్ధంతి కార్యక్రమాలు, సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో గల డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్,విగ్రహమును పట్టణ యువకులు ముస్తాబు చేసి అనంతరం కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించడం జరిగినది. కార్యక్రమంలో వైజాగ్ రమేష్, జి,ఎస్,సురేష్, నరసింహమూర్తి,ఆటో బాబు,మంజునాథ్,వెంకటేష్ కేఏ, మారుతి, బుల్లెట్, శంకర, మారుతి, నాగేంద్ర మనోజ్, సంతోష్ ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్కేటింగ్ పోటీలకు ఎంపికైన లేహత్ చంద్ర సాయికి ఎస్పీ అభినందన..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఇటీవల కాకినాడ వేదికగా డిసెంబర్ 1 నుండి 3వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్కేటింగ్ పోటీలలో అనంతపురం క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో ఇన్లైన్ స్పీడ్ స్కేటింగ్ విభాగంలో కాకర్ల లేహత్ చంద్ర సాయి అత్యుత్తమ ప్రదర్శనతో మెరిసి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై జిల్లాకు పేరు తెచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విజేతలను తన కార్యాలయానికి ఆహ్వానించి ప్రత్యేకంగా అభినందించారు. మధ్యప్రదేశ్లోని గ్వాలియర్లో డిసెంబర్ 25 నుండి జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో కూడా లేహత్ చంద్ర సాయి బంగారు పతకం సాధించి జిల్లా కీర్తిని పెంచాలని ఎస్పీ ఆకాంక్షించారు.అలాగే రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటి కాంస్య పతకాలు సాధించిన హంజా, ముక్తేశ్వరి మరియు హనీష్ లను కూడా ఎస్పీ అభినందించారు. క్రీడాకారులకు శిక్షణ అందించిన కోచ్ నాగేంద్రను, లేహత్ తల్లిదండ్రులు కాకర్ల అనిల్ దంపతులను ఈ సందర్భంగా ఎస్పీ శాలువాతో సత్కరించి కొనియాడారు.



## ఆర్ట్స్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి..

### నివాళులర్పించిన ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ పేర్కొన్నారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నగరంలోని పాత ఊరు చెరువు కట్టపై వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక.. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో శనివారం నుంచి ప్రారంభమైన స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు శబరిమల ప్రధాన అర్చకులు రాజీవ్ తంత్రి శిష్య బృందం చే జండా ప్రతిష్ట పూజా కార్యక్రమం నిర్వహించారు. జండా ప్రతిష్ట సందర్భంగా ఆకాశంలో దేవేంద్రుని రూపంలో గరుడ పక్షి రావడం.. అయ్యప్ప స్వామి భక్తాదులందరూ ఆనందోత్సాహాలతో తిలకించారు. ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 10వ తేదీతో ముగుస్తాయని కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తాత్కాలిక అధ్యక్షులు గజేంద్రమోహన్, కమిటీ సభ్యులు కేశవ, రాము, రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, వెంకటప్రసాద్, కాంతారెడ్డి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**పెనుకొండ, మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెనుగొండ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన ఒక గొప్ప వ్యక్తి అని ఆయన ఆశయాలను కొనసాగిస్తాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ మమతమ్మ, డాక్టర్ గోపీనాథ్, వేద వ్యాస్, మేదర శ్రీనివాసులు, బోయ లక్ష్మీనారా యణ, రామాంజ నేయులు, రవి, త్రినాథ్ , హనుమంతు యాదవ్, మధు సూదన్, మారుతి, ప్రసాద్, హరీష్, ముత్యాలమ్మ ,వంశీ, ధనుంజయ, ఎతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తలుపుల పోలీస్ స్టేషన్ను సందర్శించిన డి.ఎస్.పి



**తలుపుల, మేజర్ న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కదిరి డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి శనివారం సంవత్సర తనిఖీ లో భాగంగా తలుపుల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. గత 3 సంవత్సరాలలో నమో దైన కేసుల వివరాలను పరిశీలించడం తోపాటు హత్య కేసులను, దొంగతనం కేసులలోని ముద్దా యులను అరెస్టు చేసి వారిపై త్వరగా ఛార్జ్ షీట్ ఫైల్ చేసి వారికి శిక్ష పడేటట్లు దర్యాప్తు చేయాలని తలుపుల ఎస్సై నరసింహుడుకు ఆదేశించారు. ఆపై పోలీస్ స్టేషన్లోని రికార్డులను డిఎస్పి పరిశీలించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా చర్యలుతీసుకోవాలని, లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా పోలీసింగ్ చేయాలని ఎస్సై సూచనలు ఇచ్చారు. కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని షిరిడి నగర్ లో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా సమితి నాయకులు శీలానారాయణ స్వామి మాట్లాడుతూ చేనేతకు ప్రసిద్ధిగాం చిన ధర్మవరం పట్టణంలో కొత్తపేట రామ్ నగర్ లో నీలూరి కృష్ణమూర్తి అనే చేనేత కార్మికుడు ఇతనికి ముగ్గురు కూతుర్లు వారి వివాహాలు చేయడం కోసం, చేనేత ముడి సరుకుల కోసం అప్పు లు చేయడంజరిగింది. చేసిన అప్పులకు వడ్డీ కట్టలేక నేసిన చీరలకు గిట్టుబాటు లేక గత్యం తరం లేని పరిస్థితుల లో కృష్ణమూర్తి అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వారి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వారికి పది లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరి ఏ ఇతర చేనేత కార్మికులు బలవన్ మరణాలకు పాల్ప డకుండా చేనేత మంత్రి సవితమ్మ ఆ కుటుంబాన్ని పరామ ర్శించి వారిని అన్ని రకాలుగా ఆదుకోవా లని, మిగతా చేనేత కార్మికులకు భరోసా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి ఈ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి నాయకులు బెస్త కిష్టప్ప, ఈడిగ నాగరాజు, దేవాంగం వెంకటేశులు, కురబ శ్రీనివాసులు, శంకర పురుషోత్తం, కే. కంచిరెడ్డి పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**కదిరి, మేజర్ న్యూస్:** స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపో ఆవరణంలో శనివారం ఏపీ పిటి డి జై భీమ్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఘనంగా నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కదిరి ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ మైనుద్దీన్, డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్దన్న, డిపో పర్యవేక్ష ణాధికారి రామాంజనేయులు, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర, రీజినల్, డిపో నాయకులు నబి రసూల్, ఎన్సిశేఖర్, జీవైపు రావు,శంకరప్ప, దివాకర్, జై భీమ్ అసోసియేషన్ రీజినల్, డిపో నాయకులు ఆర్ జి నాయక్, గంగరాజు, గంగాధర్, జై భీమ్ గౌరవ అధ్యక్షుడు బిజెపి తలుపుల గంగాధర్, తదితరులు పాల్గొని మాట్లాడారు. సమానత్వం కోసం అంబేద్కర్ పోరాటం చేశారని ఆయన సేవలు ఎనలేనివని కొనియాడారు. తొలిత అంబేద్కర్ చిత్రప టానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబే ద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ద్వారానే సమానత్వం అందుతుందని పలువురు కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి సమావేశాలను కొన్నికులాల వారే జరుపుకోవడం బాధాకరమని స్థానిక డిపో సీనియర్ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్దన్న ఆవేదన చెందారు. అందరి సమానత్వం కోసమే అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ నాయకులు ఎస్వీనర్సు, ఎస్ఎస్ రాములు, రామచంద్ర, రమణప్ప, గంగాధర్, సుందర్, జి ఎన్ స్వామి, తిరుపాలప్ప, ఎంప్లాయిస్ యూ నియన్ నాయకులు కొండారెడ్డి, సుధీందర్ స్వామి, కే .హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ శుభ్రత పనులను పర్యవేక్షించిన బిసిఆర్ దాస్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగ జిల్లా పరిషత్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా చేస్తున్న శుభ్రత పనులను .. సీనియర్ దళిత నాయకులు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు బీసీ ఆర్ దాస్ శుక్రవారం దగ్గరుండి పర్యవేక్షించారు. ఈనెల 6న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని దళిత సంఘాలు, ఉద్యోగులు, అధికారులు, ప్రజలందరూ తరలివచ్చి జిల్లా కలెక్టర్ తో పాటు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి .. ఆయన సేవలను స్మరించుకోవలసిన ఉందని దాస్ తెలియజేశారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**అమడగూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచ మేధావి, భార త భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రి కార్మికుల హక్కుల ప్రధాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి స్థానిక బస్టాండ్ కూడలి వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థిని విద్యార్థులు ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నినాదాలు చేసుకుంటూ వర్ధంతి నివాళి శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంగలప్ప మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఓటు హక్కుతో రాజకీ యంగా ఎదగ వచ్చు నని ఓటు హక్కు అంబేద్కర్ కల్పించారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సురేష్, ఉత్తప్ప, గౌరవ సలహాదారుడు రామాం జనేయులు, మండల కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి దొడ్డప్ప, అదేవిధంగా పెనుగొండ ఎమ్మా ర్పీఎస్ నాయకులు పెద్దన్న, కిష్టప్ప, లక్ష్మీనారాయణ జడ్.పి. హెచ్ ప్రధానోపా ధ్యాయులు రమణా రెడ్డి, పాఠశాల సిబ్బంది, ఆది నారాయణ, గంగాద్రి, శివ పాల్గొన్నారు. 6ఎసితీ 20- జూప్రశీశీ

## ప్రజలకు స్వేచ్ఛ హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్

### -ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నో అటుపోట్లను ఎదుర్కోని.. శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించడం ద్వారా ప్రజలకు స్వేచ్ఛ హక్కులను కల్పించిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ ఎమ్మార్పీఎస్,ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు పేర్కొన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా దళిత సంఘాల నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు అందుతాయని, అన్ని రంగాల్లోను రాణిస్తున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దళిత సంఘాలు పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు కెపి నారాయణస్వామి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న పెద్దన్న,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నేరమెట్ల ఎల్లన్న,ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మద్దెలచెరువు మల్లీ ,అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర ,దాసగానిపల్లి కుల్లాయప్ప, బడిగీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ భారత రాజ్యాంగం, దేశానికి ఆయన చేసిన సేవలను చిరస్మరణీయంగా నిలిచిపోయాయని తెలిపారు. యువత యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, జనసేన ఇన్చార్జ్ భైరవ ప్రసాద్,టిడిపి నాయకులు కేవస్ బాహవుద్దీన్, కౌన్సిలర్లు ,నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## రూ.40వేలు ఆర్థిక సహాయం అందజేసిన డీకే బాబు

**తలుపుల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నిజాంవలి కాలనీకి చెందిన పఠాన్ నవీద్ కుమార్తె సభాఖానం గోల్ట్ షార్ట్ బిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జట్టుకు ఎంపికైన సందర్భంగా పూణే ట్రైనింగ్ నిమిత్తం పూణే నుండి నేపాల్ కు వెళ్ళగా అక్కడ ఫీజు కొరకు వైయ స్సార్సీపి తలుపుల మండల కన్వీనర్ డీకే బాబును ఆర్థిక చేయాలని కోరారు. వెంటనే స్పందించి సభా ఖానంకి వైయ స్సార్సీపీ తలుపుల మండల కన్వీనర్ డీకే బాబు రూ.40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సభాఖానం ఫీజు కొరకు రూ.40 వేల రూపాయలు అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందజేసిన డీకే బాబుకి సభాఖానం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్టకు
# తరలివచ్చి జయప్రదం చేయండి

**- ప్రజలకు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పిలుపు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ మాజీ ప్రధాని, భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాన్ని ఈనెల 12న గుత్తి రోడ్డులో ప్రతిష్ట కార్యక్రమానికి జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా బిజెపి కార్యాలయంలో నిర్వహించచన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పంతాల సురేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12న వాజపేయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర



కూటమి నేతలు హాజరవుతారని తెలిపారు. వాజ్ పాయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు.. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, నిజాయితీ కలిగిన రాజకీయాలకు వాజ్పేయి నిదర్శమని, అలాంటి మహనీయుని విగ్రహ ప్రతిష్ట కు రాజకీయాల కతీతంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రజలు పాల్గొనాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, రత్నమయ్య అల్లాడి రామచంద్రయ్య, లక్ష్మీదేవి,కిరణ్ గౌడ్,లలిత్ కుమార్, జింక వసుంధర, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆంజనేయులు, శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్ పాంశెట్టి నాగరాజు, సత్యనారాయణ రెడ్డి, దేవరాజ్, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి,చైతన్య, భీమ శేఖర్ కవితా శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమానికి ఆహ్వానం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోనిఅయ్యప్పనగర్ లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం నందు ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు జరగబో యే శ్రీ అయ్యప్ప స్వామి 49వ మండల పూజా కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని అయ్యప్ప భక్తులతో పాటు మాలదారు లందరూ హాజరుకావాలని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ జి. శంకరయ్య, కార్యదర్శి కే. వెంకటరమణ, కార్యనిర్వాహక కార్యదర్శి కె. రమేష్ బాబులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో తొమ్మిదో తేదీన ఉదయం కన్నెపూజ కార్యక్ర మానికి మొదటిసారి మాల వేసుకున్న స్వాములు



తప్పక హాజరు అవ్వాలని అదేవిధంగా సాయం త్రం పడిపూజ కార్యక్ర మానికి అయ్యప్ప మాలదారులందరూ హాజరవ్వాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా 10వ తేదీన తిరువీధులలో గ్రామోత్సవం నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమంజరుగునని, ఈ కార్యక్రమాలకు శ్రీ అయ్యప్ప స్వామి భక్తులతో పాటు మాలదారులందరూ పెద్ద ఎత్తున హాజరయి విజయవంతం చేయడానికి ఆహ్వానం పలుకుతున్నామన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ పదోన్నతి ఉత్తర్వులు అందజేత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రం గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఏ.ఎలిజిబెత్ రాణి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది జిల్లా



కేంద్రంలోని నవోదయ కాలనీలో ఉన్న గిరిజన బాలికల పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం శ్రీనివాసరావు శు క్రవారం జిల్లా కార్యాలయంలో ఎలిజిబెత్ రాణి కి పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. పదోన్నతి పొందిన ఎలిజబెత్ రాణి కి కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి ని కలిసిన డాక్టర్ బత్తల హరిప్రసాద్

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి రాయలసీమ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని శనివారం వైసిపి ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ బద్దలహరి ప్రసాద్ , జగదీశ్వర్ రెడ్డిలు తిరుపతి నగరం నందు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈనెల



13వ తేదీన నంబులపూలకుంట లో జరగనున్న అయ్యప్ప స్వామి వారి మహాపడిపూజకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి ని ఆహ్వానించడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రఘు స్వామి, యశ్వంత్ స్వామి, బావాజీ, వేను స్వామి పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** నిజమైన దేశనిర్మాణం అంటే ప్రజలకు అవ కాశాలు, హక్కులు, గౌరవం ఇవ్వడం అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్పమేధావి భారతరత్న డాక్టర్ బీఆర్



అంబేద్కర్ భారతీయ జనతా పార్టీ బిజెపి మండల అధ్యక్షులు బి. శ్రీనివాసులు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆ స్ఫూర్తి తో అణగారిన వర్గాల ఆశలను రాజ్యాంగంగా మలిచిన దార్శనికుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టిడిపి కన్వీనర్ ఎగు వింటి శ్రీనివాసులు. జనసేన చిన్న ప్రవీణ్, భారతీయ జనతా పార్టీ చిలమత్తూరు మండల మాజీ అధ్యక్షులు జి. జయచంద్ర, బిజెపి మాజీ అధ్యక్షుడు ఎస్ నరసింహప్ప, బీజే వైఎం చిలమత్తూరు మండల అధ్యక్షుడు జి అరుణ్ కుమార్, పూజారి అంపన్న, మైనార్టీ నాయకురాలు హసీనా, పి. గోపా లప్ప, వై నరసింహప్ప, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



## పొగ మంచుతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదముంది

**వాహనదారులు , చోదకులు జర జాగ్రత్తలు పాటించాలన్న రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా చలికాలం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వేకువ జామున రహదారుల్లో వాహన చోదకులు, వాహనదారులు జర జాగ్రత్తలు పాటించాలన్న రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ అన్నారు.. ఈ నేపథ్యంలో ప్రజలకు పలు సూచనలు చేశారు.. పొగ మంచులో ఆగి ఉన్న ద్విచక్ర వాహనాలను, ఎదురుగా వచ్చే వాహనాలను చలి తీవ్రత వలన పొగ మంచులో ప్రధాన రహదారి అనిపించకపోవడంతో వాహనదారులు తీవ్రవస్తులు పడుతున్నట్లు తెలిపారు.. అయితే ఈ క్రమంలోనే వాహనదారులు చోదకులు పొగ మంచు లో ఉన్న కారణంగా జర జాగ్రత్తలు పాటించి సురక్షితంగా తమ ప్రయాణం జరగాలని సీఐ వెంకటరమణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

## చదువుతోనే పేదరికంను అధిగమించవచ్చు

**- గిరిజన గురుకుల పాఠశాల మెగా పిటిఎం సమావేశంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** చదువుకు పేదరికం అడ్డు కాదని... ప్రతి విద్యార్థి ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని .. ఉన్నత శిఖరాలకు



చేరుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప సూచించారు. శు క్రవారం బుక్కరాయసముద్రం మండలంలోని గిరిజన గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ (పిటిఎం) నిర్వహించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప,జి సి సి డైరెక్టర్ రమేష్ నాయక్ , జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం శ్రీనివాసులు రావు,జిపిఎస్ఎస్ నాయకులు మల్లికార్జున నాయక్, ఎస్పై గోవిందప్ప,జన విజ్ఞాన వేదిక తిరుపల్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులందరికీ తల్లికి వందనం ద్వారా రూ.15 వేలు అందిస్తోందని, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలకు పెద్ద ఎత్తున మరమ్మతులు చేయిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, మెనూ ప్రకారం ఆహారం, మంచి విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అర్జున్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వ విద్యారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో డాక్టర్ బాబా సాహెబ్
# అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు శనివారం మహాపరిని ర్వాన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమా లలు వేసి ఘనంగా. నివాళుర్పించారు ఈ సంధర్భంగా అయన గూర్చి గ్రంథాలయ అధికారి ఆర్. మల్లి కార్జున మాట్లాడుతూ పీడిత ప్రజల హక్కుల ఉద్యమ సూరీడు అస్తమించిన రోజును గుర్తు చేసుకుంటూ భారత దేశంలో కొనసాగుతున్న అనాగరిక వ్యవస్థలపై అంతర్జాతీయ వేదికలపై గళమెత్తిన



మేధావిగా, కులం, మతం పేరుతో ఈ దేశ మూలవాసులపై అరాచకాలు అణచి వేతలపై తిరుగుబాటు చేసిన దీరుడిగా అభివర్ణించారు. తన జీవితాన్ని ప్రజల హక్కుల సాధన కోసం అహర్నశలు కృషి చేశారని అన్నారు. 1956 డిసెంబర్ 6 న ఆయన తుది శ్వాస విడిచారు అయన వర్ధంతిని మహాపరి నిర్వాణదివాస్ గా పిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది నరసింహామూర్తి, పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలో జరిగిన డాక్టర్
# అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు

**" అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి.."**
**-రైల్వేలో ఘనంగా డాక్టర్.అంబెద్కర్ వర్ధంతి...**

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ 69 అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ...పేద బడుగు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం నిరంతరం పోరాటం చేశారని, నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దర్శానికుడు డాక్టర్ అంబేద్కర్ అని, నేటి యువత ఆయన ఆశయ సాధనకు ఆదర్శంగా,స్ఫూర్తితో ముందుకు సాగవలసిన అవసరం,బాధ్యత ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. స్థానిక డీజిల్ షెడ్ రోడ్ లోని పార్కులోగల డాక్టర్. అంబెద్కర్ విగ్రహానికి, డీజిల్, విద్యుత్ లోకో షెడ్,డి ఆర్ ఎం కార్యాలయాలలోని రైల్వే ఎస్సీ ఎస్టీ రైల్వే ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో



ఏర్పాటు చేసిన వేర్వేరు కార్యక్రమాలలో అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా విద్యుత్ లోకో షెడ్ సీనియర్ డి ఇ ఇ సి.వీరయ్య, వీరసేన, వరప్రసాద్,ఎస్ ఎస్ ఇ (జనరల్) మహబూబ్ బాషా, రైల్వే ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు, ప్రతినిధులు సాయిబాబా, కిశోర్ కుమార్, వెంకటేశ్వర్లు, తలారి శ్రీనివాసులు, తిక్కస్వామి, ఓబుళపతి, రైల్వే కార్మిక సంఘాలు ప్రతినిధులు సుధాకర్, కె.శివాజీ, అప్పారావు అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంపై ఒత్తిడి తెచ్చి
# రైతుల్ని ఆదుకోండి

### ఏ పంటకైనా గిట్టుబాటు ధర కల్పిస్తున్నారా?

### వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునే విషయంలో కేంద్రంతో పోరాడాల్సిన చంద్రబాబు.. ఇక్కడి ప్రజలు, రైతులను పణంగా పెట్టి తన పాత కేసులను మాఫీ చేసుకుంటున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. కేంద్రంలో ఈ రోజు ఎన్డీయే ప్రభుత్వం ఉందంటే అది ఇక్కడి ఎంపీల వల్లేనని గుర్తు చేశారు. ఒక్క వార్నింగ్ ఇస్తే కేంద్రం దిగి వస్తుందని, కానీ చంద్రబాబు మాత్రం తన స్వప్రయోజనాల కోసం కేంద్రం వద్ద గంగిరెద్దులా తలూపుతున్నారని మండిపడ్డారు. 15 రోజులకు ఒకసారి వెళ్లి మోదీ కాళ్లు పట్టుకుని తన కేసులను మాఫీ చేసుకోవడానికి మాత్రమే సమయం వెచ్చిస్తున్నారని తెలిపారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పుట్లూరు మండలం ఎల్లుట్లలో అరటి రైతు నాగలింగం ఆత్మహత్య ఘటనను వైసీపీ శవరాజకీయాల కోసం వాడుకుంటోందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలను అనంత వెంకటరామిరెడ్డి ఖండించారు. బాధిత కుటుంబానికి ఆత్మస్థైర్యం ఇవ్వడంతో పాటు రైతాంగానికి తోడుగా ఉంటామని చెప్పడం కోసమే తాము ఎల్లుట్లకు వెళ్లామన్నారు. రైతులను ఆదుకోవాలని కోరితే శవ రాజకీయాలు చేస్తున్నామని మంత్రి వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వ ఉదాసీనత, అసమర్థ విధానాల వల్లే రైతులు శవాలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టానికి విరుద్ధంగా రైతు నాగలింగం మృతదేహానికి తెల్లవారుజామునే పోస్టుమార్టం చేసి గ్రామానికి ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చిందని ప్రశ్నించారు. కనీసం బంధుమిత్రులందరూ వచ్చే అవకాశం కూడా లేకుండా పోలీస్ బందోబస్తు మధ్య అంత్యక్రియలు పూర్తి చేయించారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీం పవన్‌కళ్యాణ్, నారా లోకేష్‌లు ఢిల్లీ వెళ్లి గిట్టుబాటు ధరల కోసం పోరాడాలని.. ప్రధాని మోదీని డిమాండ్ చేయాలని సూచించారు. రైతుల ఎవరూ నిరాశ చెందొద్దని.. అన్ని రాజకీయాల పార్టీలు, సమాజం మీకు అండగా నిలబడుతుందని చెప్పారు. చావు పరిష్కారం కాదని, దాని వల్ల మీ కుటుంబాలను మరిన్ని కష్టాల్లో నెట్టివేసినట్లు అవుతుందని తెలిపారు.

## లేపాక్షిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షిలో కూటమి నాయకులు ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా, టిడిపి కన్వీనర్ అభిలాష్, జనసేన కన్వీనర్ బాలాజీ, బిజెపి మండల అధ్యక్షుడు మూర్తి ఇతర నాయకులు మాట్లాడుతూ ఆయన ప్రజల కోసం చేసిన సేవలను వారు కొని ఆడారు , బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారని వారు తెలిపారు , ఆయన రాజ్యాంగం నిర్మాణంలో బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్లు తదితర వాటిని తీసుకు రావడంతోనే ఇప్పుడు మనకు రిజర్వేషన్లు వస్తున్నాయని తెలిపారు, అదేవిధంగా అంబేద్కర్ యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మలుసుకోవాలని తెలిపారు, దేశానికి అంబేద్కర్ తెచ్చిన రాజ్యాంగం ఎంతో ఇప్పుడు ఉపయోగపడుతోందని తెలిపారు ఈ కార్యక్రమంలో, మాజీ జడ్పిటిసి లు రామాంజినమ్మ, క్రిష్టప్ప, నాయకులు ఈడిగ చంద్రశేఖర్, గలిబి పల్లి శంకర్, చాకలి రవి, డిష్ మంజు, గోవిందు, శ్రీరామప్ప, అరుణ, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, కోడిపల్లి ఎంపిటిసి గంగాధర్, బీసీ సెల్ పార్లమెంట్ నాయకుడు నాగరాజు, సతీష్, తిప్పారెడ్డి, ఆదినారాయణ, చోళ సముద్రం నవీన్, నరేష్, అంగడి అంజి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని..
## ఆల్ఇండియా మహాసభల పోస్టర్ విడుదల

### వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండల కేంద్రంలో సిఐటియు, అంగన్వాడి, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియు 18వఅఖిలభారతమహాసభలను జయప్రదం చేయాలని, ఆల్ఇండియా మహాసభల పోస్టర్లువిడుదల చేసిన. సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రమాదేవి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై దాడి చేసే విధంగా వ్యవహరిస్తున్నాయని,లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు ?26,000 గా నిర్ణయించాల్సిన అవసరం ఉందన్నారు.ఎల్లతరబడి పంచాయతీ కార్మికులు పారిశుధ్య పనుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ,పిఎఫ్ %-% ఈఎస్ఐ అమలుకు అధికారులు, పాలకులు ముందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ అమలు అయ్యే వరకు పోరాటాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం ద్వారా 200 రోజులు పనులు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ మండల లీడర్స్ పారిజాత, రామాంజినమ్మలతోపాటు వర్కర్ల లక్ష్మీదేవి, నిర్మల, కళ అలాగే సిఐటీయూ మండల నాయకులు ఖరీమ్ హమాలీ యూనియన్ నాయకులు నాగరాజు, చిన్న సంగప్పరైతు సంఘం నాయకులు వెంకటేష్, వీరప్ప వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాధాకృష్ణ, మల్లికార్జున, మేకల పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సర్పంచ్ పంచరత్నమ్మ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా లను నెరవేర్చేందుకు కృషి చెయ్యాలని న నవనిర్మాణ సమాజ శ్రేయస్సు ప్రగతి రూపంలో బాటలు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ యాదవ్‌కు ప్రశంసించిన నాయకులు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో శనివారం 25 కిలోల12 బస్తాల బియ్యం, ఇతర తర కార్యకర్తలకు ఆర్థిక సాయంను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ అందజేశారు. వివరాల్లోకి వెళ్తే చిలమత్తూరు మండలం నుంచి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి కాలినడకన వెళ్తున్న భక్తులను చూసి.. వారికి ఆహారం, ఇతర ఖర్చుల కోసం లక్ష్మీనారాయణ యాదవ్ ఉదారంగా సహాయం అందించారు. దీంతో ఆయనను ప్రశంసించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

### ఏఐసీసీ మెంబర్ కెటి.శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన..
## జర్నలిస్ట్ స్పోర్ట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ లక్ష్మీపతి



**మడకశిర రూరల్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఏఐసీసీ మెంబర్,లింగ్వ విద్యాసంస్థల అధినేత కేటీ.శ్రీధర్,తన పుట్టినరోజు సందర్భంగా..సత్యసాయి జిల్లా మడకశిర మండలం భీమారాయనపల్లి స్థానికుడు,జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్,సత్యసాయి జిల్లా జాయింట్ సెక్రెటరీ,కే.లక్ష్మీపతి,కేటీ.శ్రీధర్ ను తననివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంచో ఫెర్రెర్ కి జన్మదిన
## శుభాకాంక్షలు తెలిపిన చల్లా కిషోర్



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:-** ఉమ్మడి అనంతపురం జిల్లా ను 50సంవత్సరాలక్రితం దత్తత తీసుకొని "రాయలసీమ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,ఫాదర్ విన్సెంట్ ఫెర్రె ర్ , విద్యా, వైద్యం, చదువు, ఆరోగ్యం, అనగరికత, నిరుద్యోగ, సమస్యలు పై అవిశ్రాంతంగా కృషి చేసిన, ఫాదర్, సిస్టర్ అన్నే ల ముద్దుల తనయుడు సంస్థ డైరెక్టర్ మంచో ఫెర్రె ర్ జన్మదిన ము సందర్భంగా ఆయన కు శుభాకాంక్షలు తెలియ జేసి మరెన్నో ఇలాంటి వసంతాలు జరుపుకోవాలని, జిల్లా ను సర్వ తో ముఖభివృద్ధి కి కృషి చేయాలనీ, ఎఫ్ సి ఆర్ సాధించడానికి మీరు చూపిన ఓపిక, నేర్పు చాలా గొప్పది అని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జిల్లా వినియోగదారుల సంఘ గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జెర్నలిస్ట్ లింగప్రసాద్, జాతీయ ఉత్తమవ్యాయామఉపాధ్యాయులు కిరణ్ చౌదరి,మెడికల్ కాలేజీ ప్రొఫసర్ వాల్మీకి శ్రీనివాస్ కుమార్, డాక్టర్ దేశం శ్రీనివాస్ రెడ్డి,మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి,,ఓబుళరాజు కరణం మల్లికార్జున బాబు, స్ఫూర్తి నాప. నరసింహులు రోజ్లీ రాజేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపి ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న మాస్టారు బద్దే నాయక్

### కాలు లేని బాధితుడికి కృత్రిమ కాలు అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దే నాయక్



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** నియోజకవర్గ వ్యాప్తంగా బాధిత కుటుంబాలకు బాసటగా నిలుస్తూ... అన్నార్థులకు అభయమిస్తూ... నేనున్నానంటూ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దే నాయక్ సాయం అందిస్తున్నారు.ఇందులో భాగంగా కళ్యాణదుర్గం పట్టణంలోని గరీబ్ నగర్ కు చెందిన కార్తీక్ ఆటో ప్రమాదం లో ఒక కాలు పోగొట్టుకున్నాడు. దివ్యంగుడిగా నడవడానికి అందరితో కలిసి తిరిగేందుకు ఒకరి సాయంతోనే వెళ్లాల్సి వచ్చేది. అయితే అదే కాలనీలో అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం అందించేందుకు నెల క్రితం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దే నాయక్ వెళ్లారు. అక్కడే బాధిత కుటుంబ సభ్యులు పద్మావతి కుమారుడు కార్తీక్ బద్దే నాయక్ కి సమస్య విన్నవించగా స్పందించిన ఆయన కృత్రిమ కాలు అందిస్తానని హామీ ఇచ్చి నెల రోజులు గడవక ముందే బాధితుడు కార్తీక్ కు తన మిత్రుడు చైతన్య తో కలిసి వెళ్లి కృత్రిమ కాలు అందించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ... కృతజ్ఞతలు తెలియజేశారు. బాధిత కుటుంబ సభ్యులు పద్మావతి, కార్తీక్ లు మాట్లాడుతూ.. ఒండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదం లో కాలు తీసివేయగా ఆసుపత్రి చికిత్స కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడ్డామని, నెల క్రితం బద్దే నాయక్ మా కాలనీ కి వచ్చినప్పుడు అడిగిన వెంటనే సాయం అందించారని అన్నారు. బద్దే నాయక్ సాయం మేమెప్పుడూ మరువలేమని అన్నారు. కృత్రిమ కాలు అందించడమే కాకుండా మందులకు ఆర్థిక సాయం అందించారని తెలియజేశారు.

## స్క్రబ్ టైఫాస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**- హాజరైన డాక్టర్ నరేష్ కుమార్, అధికారులు షమీఉల్లా, లక్ష్మనాయక్.**



**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామంలో శుక్రవారం డాక్టర్ నరేష్ కుమార్, అధికారులు షమీవుల్లా, లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో స్క్రబ్ టైఫస్ వ్యాధిపై పాఠశాల విద్యార్థులచేత ర్యాలీ నిర్వహించి వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్క్రబ్ ట్టైస్ వ్యాధి ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యగా గ్రామంలో అసిస్టెంట్ మలేరియా అధికారి లక్ష్మానాయక్ పర్యటించి, ఈ వ్యాధి ఒకరి నుండి ఒకరికి వ్యాపించదన్నారు. ఈ వ్యాధిపై ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని చికిత్స ద్వారా వ్యాధి నయమవుతుందన్నారు. గ్రామంలోని కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఈ వ్యాధిపై చికిత్సలు నిర్వహిస్తామని వారు తెలిపారు. అనంతరం గ్రామంలో మాలతీయన్ మందును అధికారులు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ కుమార్ మాట్లడుతూ.. ఈవ్యాధి చిగ్గర్ మైట్ అనే క్రిమి కాటుద్వారా వ్యాపిస్తుందని, ఈక్రిమి గడ్డివాములు ,పొలాలు, పొదలు, పశువులపాకలు, వ్యవసాయ క్షేత్రాలలో ఆవాసం చేసుకుని నివసిస్తుందన్నారు. కాబట్టి రైతులు, ప్రజలు తగినజాగ్రత్తలు పాటించాలని ప్రజలకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి లక్ష్మీనాయక్, ఎంటమాలజిస్ట్ బాలాజీనాయక్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా, ఆరోగ్య కార్యకర్త రమేష్ కుమార్,సూపర్వైజర్ రాణీ, ఏ న్ మ్ సుమిత్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దండు శ్రీనివాసులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామ రైతు నాగలింగయ్య మృతదేహానికి శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల చెరువు ఆయకట్టు ఛైర్మేన్ సత్యనారాయణ,మట్లగొంధి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ జన్మదిన వేడుకలు

**ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సర్పంచ్ రామాంజినేయులు**



**నార్పల మేజర్ న్యూస్:** నార్పల మండలంలోని సిద్ధరాచర్ల గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ సాకే రామాంజనేయుల ఆధ్వర్యంలో కుమార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అనంతపురం వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగినది ఈ వైద్య శిబిరం నందు జనరల్ మెడిసిన్ బిపి షుగర్ ఒళ్ళు నొప్పులకు హెర్నియా న్యూరో . ఆర్తో గ్యాస్టిక్ మొదలగు జబ్బులకు ఈ ఉచిత వైద్య శిబిరం నందు ఉచితంగా మందులను మాత్రలను ఇవ్వడం జరిగినది. గ్రామస్తులు గ్రామ ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకొని వెళ్లడం జరిగినది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తు సిద్దరాచర్ల సర్పంచ్ రామాంజనేయులకు, కుమార్ మల్టీ స్పెషాలిటీ సిబ్బందికి, డాక్టర్ దివ్యశ్రీ జనరల్ ఫిజిషియన్ వారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పంచాయతీ కార్యదర్శి సాకే కుల్లాయప్ప మార్కెటింగ్ మేనేజర్ నరసింహులు సచివాలయ సిబ్బంది. రవీంద్రారెడ్డి సాకే తిరుపాలు సాకే రాము ఆదెన్న రాజగోపాల్ నాయక నాగలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ గా శ్రీశైలం మురళీకృష్ణ

**బుక్కపట్నం మేజర్ న్యూస్:** సత్యసాయి తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ గా శ్రీశైలం మురళీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పుట్టపర్తి సాయి ఆరామం జరిగిన ఎన్నికల్లో మురళీకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో ఉద్యోగుల, సిబ్బంది సంక్షేమానికి, హక్కులకు కాపాడడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నా ఎన్నిక ప్రక్రియలో సహకరించిన స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవ మరియు సత్య సాయి జిల్లా అధ్యక్షులు లింగ రాంమోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైద్య అధికారులు, సిబ్బంది మురళీకృష్ణ ను అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహానికి జెసి నివాళి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని నగరంలోని జిల్లా పరిషత్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఏఎస్ డబ్ల్యూఓ రాము నాయక్, జిపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారతరాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ గారి వర్ధంతిను పురస్కరించుకుని అనంతపురం జిల్లా కేంద్రంలోని వైయస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు సాహిత్య, కోకోట విజయభాస్కర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు అశ్వర్థ నాయక్, ఎస్సీ సెల్ నాయకులు నరసింహులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళులు...



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో శనివారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు జరిగాయి. డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి వసతి గృహం వార్డెన్ కవితతో పాటు దళిత సంఘాల నాయకులు రామయ్య, నారాయణస్వామి, బాబాసాహెబ్ తదితరులు నివాళు లర్పించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంబేద్కర్ అంకితం చేశారన్నారు. ప్రతి గృహంలో చదువుతున్న బాలికలకు దేశం కోసం అంబేద్కర్ చేసిన సేవలను వివరించారు.

## ఇంచార్జ్ తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తిని సన్మానించిన బిజెపి నాయకులు



**మడకశిర,మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం మడకశిర ఇన్చార్జ్ తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తిని భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లింగప్ప, తిప్పేస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పేరు చెప్పుకొని ఆయన ఆలోచనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు

**-మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** కులాలకు హక్కులు ఇచ్చిన దేశంగా మార్చిన మహనీయుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ పేర్కొన్నారు.డా. బీఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు చెందిన వారు కాదుడ దేశానికే చెందిన మహనీయుడు ఆయన అన్నారు. ప్రపంచంలోని అణగారిన వారికి వెలుగునిచ్చిన ఏకైక మహాశక్తి బీఆర్. అంబేద్కర్ అన్నారు. హింస లేకుండా రాజ్యాంగం రాసి ప్రజలకు అధికారాలు అందించిన ఏకైక మహనీయుడు అని కొనియాడారు. ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యానికి జీవం పోసిన మహానాయకుడు అంబేద్కర్. అయన ఆశయాల కోసం మనమందరం కలిసి పనిచేయాలి ఇదే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, జెడ్పిటిసి సభ్యుడు భాస్కర్,మండల కన్వీనర్ కుల మండల కన్వీనర్ గువ్వల శ్రీకాంత్ రెడ్డి, పూల నారాయణస్వామి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉట్టి కాటమయ్య, సాకే లక్ష్మీనారాయణ, పూల రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి- బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :భారతరత్న రాజ్యాంగ నిర్మాణ కర్త బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతినీ పురస్కరించుకొని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మలోబులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొండ రాజేష్ , మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం వారి జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఎన్నో ఉద్యమాలు ఆనాడు వారు బలహీన వర్గాల కోసం చేశారని, అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే నేడు దేశంలో బలహీనవర్గాలు ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు. ఆనాడు దూర దృష్టితో ఆలోచన ఈనాడు మనందరికీ వరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు సాకే శివశంకర్, శాంత కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్,నాగరాజు, మారుతి ప్రసాద్, సూర్య ప్రకాష్,జయలక్ష్మి, చక్రధర్ యాదవ్, చైతన్య, నాగేంద్ర, దామోదర్ , ఆనంద్, రవికుమార్, తేజేశ్వర్ రెడ్డి, కాటమయ్య, సోమయ్య, అయ్యన్న ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 06:** వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ, స్థానిక మద్దన్న కుమార్తె వివాహము అనంతపురం అర్బన్ శిల్పారామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలు పాల్గొని నూతన వధువు వరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మంచి కార్యక్రమంలో వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ కుటుంబాల ఆర్థిక బలోపేతానికి

# ఎంఎస్ ఎంఈ ప్రతిపాదనలు

### - ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించిన ఎంఎస్ ఎంఈ చైర్మన్ డా. చౌడికి కృష్ణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ కుటుంబాల ఆర్థిక బలోపేతానికి ఎంఎస్ ఎంఈ ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి మంగళగిరి కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఎంఎస్ ఎంఈ చైర్మన్ డా. చౌడికి కృష్ణ శనివారం సమర్పించారు. ఒక్క కుటుంబం ఒక వ్యాపారవేత్త .. ప్రభుత్వ కార్యక్రమంతో అనుసంధానంగా ఎంఎస్ ఎంఈ నుండి రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ యువతకు వ్యవస్థీకృత పారిశ్రామిక ప్రోత్సాహ సేవల ప్రతిపాదన సమర్పించారు. రాష్ట్ర ఆర్థిక పురోగతిని గ్రామీణ కుటుంబాల స్థాయిలో బలోపేతం చేయాలనే మీ దూరదృష్టి పథకం "ఒక్క కుటుంబం ఒక వ్యాపారవేత్త" రాష్ట్రవ్యాప్తంగా ఒక కొత్త పారిశ్రామిక విప్లవానికి మార్గం సుగమం చేయడం విశేషం అన్నారు. ఈ మహత్తర లక్ష్యాన్ని మరింత వేగవంతంగా, వ్యవస్థీకృతంగా ఎం ఎస్ ఎంఈ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో 10,000 కుటుంబాలకు 2027 నాటికి 10,000 యువ పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడం లక్ష్యమని తెలిపారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు విఎన్ మాలింగప్ప ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలను స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కే భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతూ,అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, మానవ హక్కులు, విద్యా విస్తరణ కోసం జీవితాంతం పోరాటం చేసిన మహానుభావుడని వారు పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం ఆయన చేసిన కృషి భారతీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.మన దేశ రాజ్యాంగానికి రూపశిల్పిగా అంబేద్కర్ ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి అక్షయ సేవలు అందించారని, ఆయన సూచించిన "జ్ఞానం పొందు, కష్టపడు, సంఘటితం అవ్వు" అనే మార్గదర్శక సూత్రాలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు.అంబేద్కర్ జయంతి ఒక వేడుకకే పరిమితం కానిదని, ఆయన ఆలోచనలు, విలువలు, న్యాయం,సమానత్వం పట్ల అంకితభావాన్ని ప్రతిరోజూ ఆచరిస్తే గానీ నిజమైన నివాళి కాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఇ. నరసింహమూర్తి పి. ఓబన్న, నంజప్ప పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్69 వ వర్ధంతివేడుకలు



**కూడేరు మేజర్ న్యూస్:**- కూడేరు మండలం వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీ నాయకులు తెలుగుదేశం, వైయస్సార్ పార్టీ, ఎం.ఆర్.పి.ఎస్, సిపిఎం, వికలాంగుల హక్కుల పోరాట సమితి పలువురు రాజకీయ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కేవలం దళిత బహుజనల నేత కాకుండా, యావత్ భారత దేశ మానవాళి హక్కుల కోసం ఉద్యమ పోరాటంలో సల్పిన అంబేద్కర్,చిన్ననాటి నుండి అనేకసమస్యలను ఎదుర్కొని కార్మికులకోసం,కులనిర్మూలన కోసం,ఉద్యమాలు చేసిన ప్రముఖ నేత అని ఆంధ్రప్రభ విలేకరు ఎర్రి స్వామి, సూర్య విలేకరి సూర్య బాబు, కూడేరు సర్పంచ్ లలిత పేర్కొన్నారు. తదనంతరం గ్రామ సర్పంచ్ లలితమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు. పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, రాజు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కమ్మూరు రాము, సంఘం జిల్లా నాయకులు కలగళ్ల ముత్యాలు, గణేష్ పూలమాలలువేసిఘనంగా,నివాళులర్పించారు, కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు రామంజి, లక్ష్మీనారాయణ, గోపాల్, సంగప్ప, రాము, లక్ష్మీదేవి, ఈశ్వరయ్య మాల మహానాడు పరమేష్, తదితరులు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.మండల తాసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తాసిల్దార్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో, కూడేరు పోలీస్ స్టేషన్ సిఐ రాజు ఆధ్వర్యంలో, అంబేద్కర్కు పూలమాల పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు కనుచూపులో కూడా జరిగినట్టు సమాచారం లేదు.





# గుండుమల వద్ద ప్రవహిస్తున్న కృష్ణా జలాలకు జలహారతి

## అందించిన కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్ చంద్రప్ప..

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల గ్రామ సమీపాన గల హంద్రీనీవా కాలువకు కృష్ణా జలాలు విడుదల చేసిన సందర్భంగా..కాలువ ద్వారా మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం చెరువుకు గుండుమల గ్రామ సమీపం నుండి ప్రవహిస్తున్న సందర్భంగా.. గ్రామ ప్రజలు మరియు రాష్ట్ర కుంచిటిగ,వక్కలిగ,కార్పొరేషన్ చైర్మన్, లక్ష్మీనారాయణ,గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప,తదితరులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కాలువ వద్దకు చేరుకుని కూటమి ప్రభుత్వ అధిష్టాన నాయకుల చిత్రపటాల ఉంచి అనంతరం కృష్ణా జలాలకు జలహారతి చేపట్టారు.తదనంతరం చైర్మన్, లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ చంద్రప్ప, మాట్లాడుతూ..కరువు సీమను కరుణించి పెద్ద మనసుతో దృఢ సంకల్పంతో అహర్నిశలు కృషిచేసి మడకశిర నియోజకవర్గానికి కృష్ణా జలాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని మరియు కృష్ణా జలాలను తీసుకురావడానికి అహర్నిశలు శ్రమించిన నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,లకు ఈ మహోన్నత కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి మా తరఫున నియోజకవర్గ ప్రజల తరపున స్థానిక గ్రామ ప్రజల తరఫున శిరసువంచి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

## మృతుని కుమార్తెలకు ఆర్థిక సాయం

# అందించిన పాత్రికేయులు




**పరిగి మేజర్ న్యూస్** ;మండలకేంద్రంలో నివసిస్తున్న బజంత్రి గోపాల్(45) శనివారం తెల్లవారుజామున గుండె పోటు తో మరణించాడు. అయితే 8 ఏళ్ల క్రితం ఆయన భార్య కూడా ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు. అప్పటి నుంచి తమకున్న ఇద్దరు కుమార్తెలకు తల్లి దూరం కావడంతో అన్నీ తానై ఆలనా పాలనా చూస్తున్న గోపాల్ అకస్మాత్తుగా చనిపోవడంతో పిల్లలు దిక్కులేని వారయ్యారు. సమాచారం తెలుసుకున్న మండల పాత్రికేయ మిత్ర బృందం వారి ఇంటికి వెళ్లి వారికి తమ వంతు ఆర్థిక సాయం అందించారు. అంతేకాకుండా భవిష్యత్తు లో ఏ అవసరం వచ్చినా మేము తోడు ఉంటామని మృతుని కుమార్తెలకు భరోసా ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో ఎవరైనా దయగల హృదయం గలవారు ముందుకొచ్చి వారికి అవసరమైన సహాయం అందించగలరని పాత్రికేయులు విన్నవించుకున్నారు.ఎవరైనా సహాయం చేయదలచిన వారు నేరుగా వారి బ్యాంకు ఖాతాకే సొమ్ము జమచేయవచ్చుపేరు : బి అక్షిత బ్యాంక్ : కెనరా బ్యాంక్ అకౌంట్ : 31342200115879బ్రాంచ్ : పరిగి ఐఎఫ్ఎస్సి కోడ్ :సీఎన్ఆర్ బి0013134

## అమృత వైన్ షాప్‌లో చోరీకి యత్నం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని అమృత వైన్ షాప్ నందు దుండగులు చోరీకి ప్రయత్నించిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. దుండగులు వైన్ షాప్ తాళంకు పెట్రోల్ పోసి నిప్పు అంటించారని, తాళం రాకపోవడంతో దుండగులు పరారైనట్లు వైన్ షాప్ నిర్వాహకులు తెలిపారు. సంఘటనపై మండలంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

## అంబేద్కర్ 69వ వర్ధంతి..

### రాజ్యాంగ పరిరక్షణకై పిలుపునిచ్చిన సాకే నరేష్




**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం నగరంలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు, న్యాయవాది సాకే నరేష్ , ఆర్ ఈ ఎఫ్ రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, గౌరవ అధ్యక్షులు బలికొండ రామకృష్ణ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఇన్నేళ్లు అయినా సరిగ్గా అమలు కాకుండా బడుగు బలహీన వర్గాలు అగ్రవర్ణాల ఆధిపత్యంలో అణచివేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలు ఓటు హక్కును ఆయుధంగా చేసుకుని రాజ్యాంగ హక్కులను సంపాదించుకోవాల్సిన అవసరాన్ని హితవు పలికారు. కార్యక్రమంలో ప్రకాష్, భాషా, శ్రీనివాసులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలోనే అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ శ్రేణులతో జోహార్లు అనిపిస్తూ ఆయన ఆశలను సాధిస్తామని, లాల్ నీల్ జెండాలు కలిసి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని నినాదాలతో భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త స్వర్గీయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా శనివారం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అంబేద్కర్ సర్కిల్ల వద్దనున్న అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వీరభద్ర స్వామి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, ఎస్ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటు హక్కు రాజకీయ నాయకుల బిక్ష కాదు..

# అంబేద్కర్ కల్పించిన హక్కు

## -జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు, దళిత సంఘాల నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దేశంలోని ప్రజలకు ఓటు హక్కు రాజకీయ నాయకుల బిక్ష కాదని.. డా బిఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కు అని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు, దళిత సంఘాల నాయకులు బీసీఆర్ దాస్, యల్లన్న, చిరంజీవి, దళిత సంఘాల నాయకులు అక్కులప్ప, సాకే హరి పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో కలసి దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ నిరుపేద అయినప్పటికి ప్రపంచవ్యాప్తంగా నిరాజనాలను అర్పిస్తున్నారని, అందుకు ఆయన చదువు విజ్ఞానవంతులు ఒక్కటే కారణం అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారంటే చదువు, మేధ ద్వారా సాధ్యమైందని తెలిపారు. నెహ్రూ లాంటి వాళ్ళు ఓటు వేయాలంటే జమీందార్లు అయి ఉండాలని చెబితే,.సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి వారు డిగ్రీ చదివి ఉంటేనే ఓటు వేయాలని , రాజకీయ నాయకుల వితండ వాదాన్ని త్రోసిపుచి, 18 సంవత్సారాలు నిండిన భారతీయ పౌరులకు ఓటు హక్కు కల్పించిన మహోనుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్పిగా తీసుకుని.. ప్రతి ఒక్కరు చదుకోవాలని, చదువే సంపద ,చదువే విజ్ఞానమిచ్చి సమాజం లో సామాజిక హెూదా కల్పించి, విలువ గౌరవాన్ని ఇస్తుందని ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అమెరికా రాజధాని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి బి. ఆర్.అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14ను "విశ్వ విజ్ఞాన దినము"గా ప్రకటించి పాటిస్తారని తెలిజేయడం గర్వంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సూరి, నాగరాజు, సీఎం నరసింహులు, బంగి ఓబుళపలతి, నగేష్, బండారు కుళ్లాయప్ప, మీనుగ రామాంజినేయులు, సప్తై శివ, రామోజీ, రెడ్డప్ప, నాగమ్మ, శాంతి, రాము, రాజు, రాజు, పెద్దలయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన

# మహనీయుడు అంబేద్కర్

## - వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ మేధావి, భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో మాల మహానాడు సంఘం, కుల నిర్మూలన పోరాట సమితి,దళిత విముక్తి సంఘం, ఎస్సీ,ఎస్టీ, ,బిసి మైనార్టీ జేఏసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు జిల్లా అధ్యక్షులు ఓబుళరాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి..అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని...దళిత ఆశాజ్యోతి అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఓబులరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య హక్కులను, విశ్వవ్యాప్తంగా చేసిన మహెూన్నత కీర్తి శిఖరం బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్డు మర్రి ఓబులేసు,ఎస్సీ ఎస్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులు,ఎస్సీ,ఎస్టి మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాకెట్ల సూర్యనారాయణ,మాల మహానాడు ప్రధాన కార్యదర్శి సంగరాజ్,జిల్లా కార్యదర్శి అజయ్, ఎస్సీ,ఎస్టీ యూత్ జిల్లా అధ్యక్షులు తలారి రాజేష్,ఎస్సీ ఎస్టీ మైనారిటీ కళ్యాణదుర్గం నియోజక వర్గం దొడగట్ట మారెన్న,కమిటీ సభ్యులు రత్నమ్మ, ముత్యాలమ్మ,ఆదిలక్ష్మి, పద్మ, గొల్లవిమల,కాంతమ్మ,నల్లమ్మ,సంజమ్మ, చౌడమ్మ, వరలక్ష్మి,నాగమ్మ, భారతి, ఈశ్వరమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ 69 వర్ధంతి వేడుకలు

### ఘన నివాళులు అర్పించిన తెలుగు దేశం నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాణ పితామ హుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రం పంచా యతీ కార్యాలయ ఆవరణంలో నందు ఉన్నడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హాస్య విగ్రహానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. ఘన పలువురు వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి, అంబేద్కర్ అణగారిన వర్గాల అభివృద్ధి, సమానహక్కులు, విద్యా ప్రసారం, మహిళలకు సాధి కారత, అంబేద్కర్ కృషితో దేశంలో ప్రతి పౌరుడికి అందాయ న్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, స్వేచ్ఛ, సమాన అవకాశాలు కల్పించింది. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు ఆయన చూపిన మార్గం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోంది.అంబేద్కర్ ఆశయా లు, మనందరికీ స్ఫూర్తి, సమానత్వం, న్యాయం, సోదర భావం నెలకొనే భారత నిర్మాణమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో విశ్రాంత్ ఉపాధ్యా యుడు కనుముక్కల లక్ష్మన్న, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కొట్లో మంజూరెడ్డి,డీలర్ వై నరసింహులు, నితీష్ కుమార్, నాయక్. పుట్ల రవీంద్ర, కొండ్రెడ్డి బయారెడ్డి, పూల రామయ్య, డి రామ ప్ప, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**తనకల్లు, మేజర్ న్యూస్ : మండ**ల పరిధిలోని వంకపల్లి, కొక్కంటి క్రాస్ ప్రాంతాల్లో శని వారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాల వద్ద పూలమాలు వేసి నివాళు లర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దాదాసాహెబ్ అవార్డు గ్రహీత డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దళిత సేవా సంఘం నాయ కులు చిన్నప్ప మాట్లాడుతూ నేటి సమాజంలో పేదలు, బలహీన వర్గాలకు న్యాయం జరుగు తుంటే, వారి స్వరం వినిపిస్తుంటే, రక్షణ, గౌరవం లభిస్తుంటే అది అంబేద్కర్ కృషి ఫలితమేననిపేర్కొన్నారు. ప్రస్తుతం దేశ రాజకీయాల్లో రిజర్వే షన్ వ్యవస్థ అమల్లో ఉండగా, దానికి పునాది మహానుభావుడు అంబేద్కర్ వేసినదేనని కొని యాడారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ డి.ఎస్.ఎస్ అధ్యక్షుడు చిన్నప్ప, అంజనప్ప, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు పులికంటి నరసింహులు, భావన్న, లక్ష్మన్న, బావన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు సోంపాలెం నాగ భూషణం, వెంకట రమణ, రాజన్న, తెలుగు యువత నాయకుడు మహ బూబ్ బాషా, బాలినేని రవి, ప్రసాద్ నాయక్, ఆదినా రాయణ, శ్రీనివా సులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో బాలరాజు శెట్టిలక్ష్మి దంపతులు

### 250 చీరలు, దుప్పట్లు పంపిణీ



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని చౌడేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో శనివారం బాలరాజు శెట్టి,లక్ష్మి దంపతులు ఉదారంగా సేవా కార్య క్రమం నిర్వహించారు. సమాజ సేవను ప్రధాన ధ్యేయంగా తీసుకొని, ఈ దంపతులు సుమారు 250 మంది నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ "మన ఊరు, మన ప్రజలకు ఏ విధంగైనా తోడ్పడాలని మా కుటుంబం ఎల్లప్పుడూ ప్రయ త్నిస్తుంది. మున్ముందు ఇలాంటి మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడ తాం" అని తెలిపారు.ఈ పంపిణీ కార్యక్రమంలో సోముశేఖర్ గ్రామస్తులు, పాల్గొని దంపతుల సేవా భావాన్ని అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మంత్రి సవితమ్మ



పెనుకొండ, మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రి సవితమ్మ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రపంచంలోనే అపర మేధావిగా పిలవబడుతున్న డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఆయన రచించిన రాజ్యాంగం తోనే నేడు ఎస్సీ ఎస్టీలు అభివృద్ధి సంక్షేమ ఫలాలను పొందుతున్నారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలోనే ప్రజలు నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**నల్లచెరువు,మేజర్ న్యూస్ :** ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ వైద్య విధానాన్ని ప్రైవేటీకరణ చేయడం ద్వారా సంభవించు అనర్థాలను ప్రజలకు సమగ్రంగా వివరించి వారి ఒప్పదముతో సంతకాల సేకరణ జరుగుతుందన్నారు. కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మక్బూల్ అహ్మద్ ఆదేశాలు మేరకు మండల కన్వీనర్ రవిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నామని. వైద్య విద్యను ప్రైవేటీకరణ చెయ్యడం ద్వారా పేదలకు వైద్య విద్యఅందరి ద్రాక్ష పండులా మారుతుందని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వైద్య విద్యను సామాన్యు లకు సైతం అందుబాటులోకి తెచ్చారన్నారు.వైయస్సార్సీపీ అధికారంలోకి వస్తేనే సామాన్యులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నల్లచెరువు బూత్ కన్వీనర్ ప్రభాకర్, సూరి, రామ్మోహన్ రెడ్డి, సోమగుట్ట సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కదిరి వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త బియస్ మక్బుల్ ఆదేశాలతో, మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులఅర్పించారు.ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు కొండకమర్ల ముస్తఫా, బిఎస్ కలాం, మండల కమిటీ సభ్యులు నరేంద్రనాథ్, లక్ష్మిరెడ్డి, బిఎస్ నిజాం, పోరెడ్డి హరినాథ్ రెడ్డి, మండ్లిపల్లి మాధవరెడ్డి, సునీల్ రెడ్డి, డాక్టర్ ఇమామ్ సాబ్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం స్థానిక దళిత, ఎమ్మార్పీఎస్ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమా లవేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగం రూపకల్పన చేయడం ద్వారా అందరము స్వేచ్ఛగా, స్వతం త్రంగా సమానత్వంగా బ్రతుకుతున్నామని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రమణ, అంజనప్ప ఎర్రదొ డ్డప్ప, శ్రీనివాసులు, భావన, ఆనంద్, నాగభూషణ తో పాటు వెంకటేశు వెంకటేష్, ఆదినా రాయణ నాయక్, షబ్బీర్, కుల్లాయప్ప, ఎమ్మార్పీఎస్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు లక్ష్మీపతి తో పాటు పలువురు పాల్గొన్నారు.